తెలంగాణ రాష్ట్రంలో దాదాపు యాభై శాతం విద్యార్థుల విద్యావసరాలను తీరుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో రెసిడెన్షియల్ సౌకర్యాలతో కూడిన కె.జి.బి.విలూ,మోడల్ స్కూళ్లు, గురుకులాలలో మొన్నటికి మొన్న మహబూబ్‌బాద్‌లో, భూపాలపల్లిలో, ఆదిలాబాద్‌లో, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో నిన్న మహబూబ్‌నగర్‌లో రాష్ట్రంలో రోజూ ఏదో ఒక చోట విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారినపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రులు ఆయా విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించడానికే జంకుతున్నారు. మధ్యతరగతి, నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే ప్రభుత్వాల లక్ష్యం గొప్పదే. కాని ఆచరణే అధ్వాన్నంగా ఉందని చెప్పక తప్పదు. పెరుగుతున్న ధరల కనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, సదరు బడ్జెట్ కేటాయింపులతో కనీస పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు సమకూర్చలేని స్థితితోపాటు, అరకొర జీతాలతో వంట చేసే సిబ్బంది వెతలు, అద్దె భవనాలలో అరకొర వసతులతో సరైన వంటశాలలూ లేక గురుకుల విద్యాసంస్థలు,హాస్టళ్లు కొనసాగుతున్న వైనం అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. వేల సంఖ్యలో హాస్టల్ విద్యార్థుల భోజన అవసరాలను తీరుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టళ్లలో కంటికి కనపడని ఈ ఫుడ్‌పాయిజనింగ్ సమస్య ప్రభుత్వ విద్యాసంస్థల హాస్టళ్లలోనూ, ఈ మధ్యకాలంలో ప్రారంభమైన ఐఐటిల్లోనే ఎందుకు స్వైర విహారం చేస్తుందో లోతుగా అధ్యయనం చేయాల్సిందే. విశ్వ విద్యాలయాలలోనూ వేలమంది విద్యార్థులు హాస్టళ్లలో జీవితాలను గడుపుతున్నవారికి సైతం ఈ ఫుడ్ పాయిజనింగ్ సమస్య ఎదురుకావడం లేదు. వంటశాలలో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తయారు చేయబడి పరిశుభ్రమైన వాతావరణంలో సదరు ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించేవరకూ చీఫ్‌కుక్‌తోపాటు చికెన్, గుడ్లు, కూరగాయల ధరలకు సంబంధించి టెండర్ల ద్వారా నిర్ణయించే ధరలు వారికి గిట్టుబాటుగా లేకపోవడం. ఫలితంగా నాణ్యమైన ఆహార పదార్థాలను కాంట్రాక్టర్లు విద్యాసంస్థలకు పంపిణీ చేయలేకపోతున్నారు. మరోపక్క పొరుగు సేవల ప్రాతిపదికనే క్యాటరింగ్, వైద్యసదుపాయాల కల్పన, అరకొర జీతాలతో కుకింగ్ సిబ్బంది సేవల వినియోగం, శానిటేషన్ సదుపాయాల కల్పన మృగ్యంగా మారుతోంది. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు. గత ఏడెనిమిది నెలలుగా ప్రభుత్వ ఫుడ్ ప్రొవిజన్స్ బిల్లులను క్యాటరింగ్ కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం, ఫలితంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన ఫుడ్ మెటీరియల్ సప్లయ్ చేయలేకపోతున్నారు.అవసరమైన వంటగ్యాస్ అరువుపై లభించే అవకాశం లేనందున నెలనెలా తమ జీతం మొత్తం వంటగ్యాస్‌కొనుగోలు కోసం వెచ్చించాల్సి వస్తుంది. దీనికితోడు అంతర్గత తనిఖీ, నియంత్రణ లోపాలు, ఆకస్మిక పర్యవేక్షణ అసలే లేకపోవడం, హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్ల సర్వీసులు అందుబాటులో లేకపోవడంతోపాటు, ప్రతి విద్యాసంస్థలో వైద్యసదుపాయాలను అందించడం కోసం సింగిల్ ఎ.యన్.యమ్.ని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం చేసినప్పటికీ సదరు ఎ.యన్.యమ్ 24గంటలు వైద్య సేవలను అందించడం కష్టంగా మారడం. సర్కార్ దవాఖానల్లో రెసిడెన్షియల్ విద్యాసంస్థల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన వైద్యసేవలతోపాటు అవసరమైన మందులు అందుబాటులో లేకపో



వడం. వెరసి కర్ణుడిచావుకు వెయ్యి కారణాలన్నట్లు ఇటీవల రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థుల అనారోగ్యాలకు, ఆకస్మిక మరణాలకు ఇవన్నీ కారణాలుగా అంగీకరించక తప్పదు. ఇటీవల రాష్ట్రంలో వివిధ సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థులు అనారోగ్యానికి, అకాల మృత్యువాతపడుతుండడానికి కారణం ఆయా విద్యాసంస్థలలో హౌస్ మాస్టర్లు, ఎ.యన్ఎమ్‌లూ, ప్రిన్సిపాల్‌లూ, ప్రత్యేకాధికారులను బాధ్యులను చేస్తూ సదరు నేరాలకు శిక్షగా శాశ్వత ఉద్యోగులైతే గరిష్ఠంగా ఆరు నెలలపాటు విధుల నుండి సస్పెండ్ చేయడం, అదే కాంట్రాక్ట్ అధికారులైతే వారిని శాశ్వతంగా విధుల నుండి తొలగించడాన్ని ఒకే నేరానికి రెండు రకాల శిక్షలు విధిస్తున్న ప్రభుత్వ ద్వంద్వ వైఖరివల్ల అసలే ఉద్యోగ భద్రత కొరవడి, ప్రతియేటా తమతమ ఉద్యోగ సర్వీసుల రెన్యూవ్ అనివార్యమైన పరిస్థితులలో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా బతుకుతున్న సదరు ప్రత్యేక అధికారులూ, ఉద్యోగుల పాలిట వంద శాతం వివక్షగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. దీనికితోడు బాధిత కుటుంబాలకు జీవనాధారంగా ఆ కుటుంబాలలోని సభ్యులకొకరికి ప్రభుత్వ ఉద్యోగాల్ని కల్పించడంతోపాటు అవసరమైన తక్షణ ఆర్థిక సహాయాన్ని నష్టపరిహారం రూపంలో చెల్లించకపోవడం శోచనీయమే. వివిధ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తమ కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన విద్యార్థుల్లో కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో అకాలమరణాల పాలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ సందర్భంగా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఆయా కుల సంఘాల నాయకులూ, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులూ సైతంఆయా సంఘటనల్లో మరణిస్తున్న విద్యార్థుల మరణాలకు కారణంగా క్షేత్రస్థాయి అధికారులను బాధ్యులను చేస్తూ వారిని శిక్షించాల్సిందేనని గొంతెత్తుతుండడం అభినందనీయమే. ఈ నేపథ్యంలో ఒత్తిడికి లోనైన జిల్లాస్థాయి అధికారులు తక్షణ స్పందనగా సదరు వ్యవస్థ పనితీరుని లోతుగా విశ్లేషించి పైస్థాయిలో పనిచేస్తున్న అధికారుల లోపాలను పరిశీలించకుండా ఆ వ్యవస్థలో చివరిఅంచెలో ఉద్యోగులుగా కొనసాగుతున్న వారినే శిక్షించడం బాధాకరం. నిజానికి సదరు విద్యార్థుల దురదృష్టకర మరణాలకు కారణమవుతున్న ప్రభుత్వ విధానాల లోపాలను శాస్త్రీయంగా పరిశీలించాలి. అరకొర బడ్జెట్ కేటాయింపులూ అద్దెభవనాలలో అరకొర వసతులతో జీవనం విద్యాభ్యాసం, శాశ్వత ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, తాత్కాలిక ఉద్యోగులపై తీవ్రమైన ఒత్తిళ్లు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో శాశ్వత వైద్యవ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం లాంటి అనేక విషయాలపై పూర్తిచిత్తశుద్ధితో ముందుకు సాగని ప్రభుత్వాల వైఖరి వల్లే ఇలాంటి దురదృష్టకర మరణాలు జరుగుతున్నాయనే ప్రజాస్వామ్య వాదుల ఆవేదన ప్రశ్నించే గొంతుకలకు అర్థమైతే బాగుంటుందేమోననిపిస్తోంది. ప్రాణం విలువ వెలకట్టలేనిది. నేరస్తులకు శిక్ష పడాల్సిందే. వందమంది దోషులు తప్పించుకొన్నా పర్వాలేదు కాని ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడడానికి వీల్లేదనే భారత శిక్షాస్మృతి స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందే. కాని దశాబ్దాల తరబడి ఉద్యోగపరమైన అభద్రతా భావంతో కాంట్రాక్ట్ ఉద్యోగ విషవలయంలో విలవిల్లాడుతూసైతం ఎన్ని వ్యతిరేక పరిస్థితులు ఎదురైనా నెలల తరబడి జీతాలు లేకున్నా ఆరు నెలలుగా ఆఖరుకు పిల్లలకు ఫుడ్‌ప్రొక్యూర్‌మెంట్ లోపాల్ని సరిదిద్దడానికి అత్యవసర సరుకైన వంటగ్యాస్‌ని సమకూర్చడానికి నెలనెలా తమ జీతాలను ఖర్చుపెట్టాల్సివచ్చినా వెనుకంజ వేయకుండా వారి ఆకలిని తీరుస్తున్న ప్రత్యేక అధికారులు, ప్రిన్స్‌పాల్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి మరణాలకు ఎందుకు కారణమవుతారో అర్థంకావడం లేదు. నిజానికి సమగ్ర విచారణతో సమస్య మూలాలను శోధించకుండా అసలు వారునేరం చేసినారనే నిర్ధారణ జరగకుండానే ఏకపక్షంగా నిర్ణయంతో వారిని ఉద్యోగాలనుండి తొలగించడం ద్వారా దశాబ్దాల వారి త్యాగాలను విస్మరించినట్లవుతుంది. ఒక మరణానికి పరిష్కారంగా ఉద్యోగం నుండి తొలగించబడిన వారికుటుంబాలను వీధులపాలు చేసి మరిన్ని మరణాలకు దారితీసే విపత్కర పరిస్థితులను సృష్టించినట్లవుతుంది. ●

# భాషాపండితులకు ఏవీ పదోన్నతులు!

యాడవరం చంద్రకాంత్ గౌడ్

సుప్రీం కోర్టు తీర్పుప్రకారం పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషా పండితులకు, పి.ఇ.టిలకు వర్తించలేదు. భాషా పండితులు, పిఇటిలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. మిగతా ఉద్యోగుల ముందు చులకనగా చూడబడుతున్నారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండితులకు, పి.ఇ.టిలకు మూడు దశాబ్దాలుగా పదోన్నతులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది ముమ్మాటికీ పండితుల పట్ల సవతి ప్రేమ. భాషా పండితులకు గౌరవంగా పదోన్నతులు ఇస్తామని ప్రపంచ తెలుగు మహాసభల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రపంచ తెలుగు ప్రతినిధుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ పదోన్నతులు రాలేదు. గ్రాడ్యుయేట్, టీచర్ల శాసనమండలి ఎన్నికల ముందు భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వనున్నట్లు హడావుడిగా రాష్ట్ర ప్రభుత్వం జి.వోలు విడుదల చేసింది. అన్ని ప్రముఖ పత్రికలలో భాషాపండితుల పదోన్నతులు అనే శీర్షికతో పతాక శీర్షికలతో వార్తలు ప్రచురింపబడ్డాయి. కాని అసలు విషయానికి వస్తే ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ శ్రమదోపిడీకి గురవుతున్నారు. భాషా పండితులుగా ఉద్యోగంలో చేరి భాషా పండితులుగా పదవీ విరమణ చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషాపండితులకు, పి.ఇ.టిలకు



ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. భాషా పండితుల దగ్గర చదువుకున్న వారు స్కూల్ అసిస్టెంట్లుగా, ప్రధానోపాధ్యాయులుగా, విద్యాశాఖ పర్యవేక్షణ అధికారులుగా వస్తున్న, భాషా పండితులకు మాత్రం పదోన్నతులు లేనేలేవు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఒక ఉద్యోగంలో చేరిన వారికి కనీసం మూడు పదోన్నతులు ఇవ్వాలి అని ఉంది. ఆచరణలో భాషా పండితుల విషయంలో ఒక్క పదోన్నతి రావడం లేదు. తెలంగాణ ప్రభుత్వం పదోన్నతులకు మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించి జీ.వో 10.11 విడుదల చేసింది. భాషా పండితులకు మూడు సంవత్సరాలు కాదు ముప్పై సంవత్సరాలు గడిచినా పదోన్నతులు రావడం లేదు. భాషా పండితుల జీతాలు స్కూల్ అసిస్టెంట్ జీతాలు దగ్గరలోనే ఉన్నాయి. ఆర్థికంగా కాకుండా ఆత్మగౌరవం కోసం పదోన్నతులు అడుగుతున్నారు. ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశాల్లో ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇస్తామని ప్రకటించారు. వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ మొదలు పెట్టాలి. ఉపాధ్యాయులకు పదోన్నతులు బదలీలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారు. బదలీలు, పదోన్నతులకు మార్గదర్శకాలు విడుదల చేయాలి. భాషా పండితుల కల సాకారం చేయాలి.

# హింస-ప్రతిహింసల చట్రం దాటలేమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్ జిల్లాలో రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. కొందరు గాయపడ్డారు. భద్రతా బలగాల గాలింపు సందర్భంగా హల్లూరు అడవుల్లో తారసపడిన సాయుధ మావోలకు జవాన్లకు మధ్య కాల్పు లు జరగ్గా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మరణించారు.ఇద్దరి శవాలను వారుతీసుకెళ్లారని, మిగిలిన నాలుగు మృతదేహాలను సంఘటనాస్థం నుంచి స్వాధీనం చేసుకున్నామని బస్తర్‌రేంజి ఐజి సుందర్ రాజన్ ఆ జిల్లా ఎస్పీ ఆంజనేయ వైష్ణవ్ తెలిపారు.ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వారోత్సవాల పేర మవోలు అడవుల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని గాలింపు జరపగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నదని వారు వివరించారు. మృతుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు మోహన్‌కడ్తి, తుట్వారా, ఎల్‌ఓసి సభ్యుడు రమేశ్, మహిళా మావోయిస్టు సుమిత్ర మృతదేహాలు లభ్యంకాగా మరోరెండు మృతదేహాలను సాయుధ మావోలు మోసుకువెళ్లారని చెప్పారు. మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. ఇదిఇలా ఉంటే గత నెల నవంబరు 21న సుకుమా జిల్లాలోని దబ్బకొంట పోలీసు బేస్ క్యాంప్‌పై మావోలు రాకెట్ లాంఛర్లతో భీకర దాడిచేశారు. తాము బేస్ క్యాంపుల ఏర్పాటుకు వ్యతిరేకమని పలు సందర్భాలలో వారు ప్రకటించారు. ఇటీవల జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కమాండర్లు వివిధ కమిటీల కీలక నాయకులు దర్శన్‌పెద్దా, జగేష్‌లు మరణించడంతో ఆగ్రహంతో మావోలు నవంబర్ 22న నారాయణపూర్, కాంకేర్, కొండగావ్ జిల్లాల బంద్‌కు పిలుపునిచ్చి మెరుపుదాడులకు దిగారు. రాకపోకలకు ఆటంకం కలిగిస్తూ పెద్ద చెట్లను నరికి రహదారులకు అడ్డంగా వేశారు.అంతేగాక ఓ ప్రైవేట్ బస్సు, ట్రాక్టర్, టిప్పర్, జెసిబీ ఇతర వాహనాలను దగ్ధం చేశారు. దీని కొనసాగింపుగా బేస్ క్యాంప్‌పై రాకెట్ లాంఛర్లతో దాడిచేసి బీభత్సంసృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లో వారం, పదిరోజుల వ్యవధిలోనే భారీ హింస- ప్రతిహింస స్పష్టంగా కనిపిస్తోంది.దశాబ్దాలుగా మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య కొనసాగుతున్న ఈ హింసలో ఎందరో అసువులు బాశారు. మరెంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ఉద్రిక్త వాతావరణం,అలజడి-ఆందోళనల కారణంగా అభివృద్ధి స్తంభించిపోతోంది. దశాబ్దాలుగా ఇదే దృశ్యం పునరావృతమవుతూ ఉంది. దీనివల్ల ప్రతికూల పరిస్థితులే తప్ప సానుకూల స్థితిగతులు కానరావు. మరి ఏమిటి ప్రయోజనం? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి భద్రాది కొత్తగూడెం జిల్లాకు వలస వచ్చిన గుత్తికోయలు, మావోయిస్టుల భావజాలంతో ఎంతోకొంత ప్రభావితమైనవారు ఇటీవల చంద్రుగొండ అటవీ అధికారి శ్రీనివాసరావును దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలోనూ హింస- ప్రతిహింస



పరంపర దశాబ్దాలుగా కొనసాగుతున్న విషయం విదితమే.ఎవరైనా దీన్ని ఎలా ఆహ్వానిస్తారు? ఓవైపు నింగిలోకి ప్రైవేట్ ఉపగ్రహాలను పంపుతూ ఉంటే, ఇలా హత్యలు, అత్యాధునిక ఆయుధాలతో దాడులు,రాకెట్ లాంఛర్లతో విరుచుకుపడడం, విధ్వంసాలకు తెగపడటం విడ్డూరంగా కనిపిస్తుంది. తమ రాజకీయ దృష్టికోణం, సిద్ధాంతం ఆధారంగానే పేదలకున్యాయం జరగాలని,వారికి రాజ్యాధికారం దక్కాలని ఈ పంథా ఎంచుకున్నామని మావోయిస్టులు హింసను ఎంత సమర్థించుకున్నా విశాలప్రజానీకం దాన్ని అంగీకరించే పరిస్థితి లేదు. ఆ విషయం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. మరి వారివాదన ఎలా ఆమోదనీయం. వర్తమానంలో హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగం కల్పిస్తున్న రక్షణలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న సాధికారత చైతన్యం చుట్టూనే ప్రజలు పరిభ్రమిస్తున్నారు తప్ప అరణ్యాల వెంట ఆయుధాలు పట్టుకుని తిరగాలని భావించడం లేదు.ఆ మార్గానికి కాలం చెల్లిందని ప్రపంచ పరిణామాలు చాటి చెబుతున్నాయి. మావో ఆలోచన, ఆయన పంథా చైనాలోనే వీగిపోయింది. అక్కడ దశాబ్దాల క్రితమే వారి ప్రధాన నాయకులే ప్రపంచంతో కలిసి నడవడం ముఖ్యమని ప్రకటించి అంతవరకు తీవ్రంగా వ్యతిరేకించిన విధానాలను అక్కున చేర్చుకుని, శరవేగంగా అభివృద్ధి బాటపట్టారు, సాధించారు. ఆ దూకుడుకు ప్రపంచమే నిర్వరబోయింది. మరి భారత మావోయిస్టులు మాత్రం ఆ కీలక పరిణామాన్ని, మార్పును, సాంకేతిక సామాజిక రంగాల్లో చోటు చేసుకున్న విప్లవాత్మక, గుణాత్మక పద్ధతుల్ని పట్టించుకోకుండా ఇలా హింసావృత్తంలో చట్రంలో తిరుగుతూ, విధ్వంసాలకు పాల్పడుతూ పేదప్రజల సంక్షేమం, రాజ్యాధికారం గూర్చి మాట్లాడటం పరస్పర విరుద్ధఅంశం.వర్తమానంలో ప్రపంచమంతటా ప్రజాస్వామిక పవనాలు బలంగా వీస్తున్న విషయాన్ని వాస్తవాల్ని విస్మరించి వందేళ్ల క్రితపు మావో ప్రతిపాదనలను తలకెత్తుకోవడమంటే చదివేస్తే ఉన్న మతిపోయిందన్న చందంగాఉంది. భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎన్నిక అనంతరం, ఆదివాసీల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి పెద్దపీటవేసిన,వేస్తున్న విషయం తెలిసిందే. ఆదివాసీల్లోనూ ఉత్సాహం, తెలివిడి,చైతన్యం పెరిగింది. ఈ విషయాన్ని అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచానికి తెలుస్తోంది.రాజ్యాధికారం వారిచేతికి వస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందనేది కేవలం నినాద ప్రాయమైనమాట. ఆధునిక యుగంలో వ్యక్తులు, సమూహాలు సంపూర్ణంగా వికాసం చెందాలంటే వారు సమకాలీన జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే అది సాధ్యమవుతుందని అనుభవం చెబుతోంది. ఆ రుజువులు అంతటా కనిపిస్తున్నాయి. దీన్ని విభేదించే నిపుణులు మేధావులు ఎవరూ లేరు. స్వప్రయోజనాలు ఆశించే వారు తప్ప!మరి ఈ మార్గాన్ని విద్య,విజ్ఞాన, చైతన్య అవగాహన మార్గాన్ని విస్మరించి తమ సౌకర్యార్థం ఆ పద్ధతిని తులనాడుతూ, అది పాలకులకు పనికొచ్చేదే తప్ప పాలితులకు కాదని కుతర్కంతో వాదనలతో ఇతరుల నోళ్లు మూయించే విధానం ఎంత కాలం మనగలుగుతుంది? భేషజాలకు పోకుండా కొంతమంది నాయకులకు విధేయతను ప్రకటించాలని, కొనసాగించాలని,నమ్మిన సిద్ధాంతం సతతం హరితమన్న సంకుచిత విశ్వాసం వల్ల ఒరిగేది శూన్యం. ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజల సంక్షేమం, సాధికారత ముఖ్యం. ఆ జీవనాడి మావోయిజంలో లేదని దశాబ్దాలుగా పదే పదే రుజువవుతున్నా హింస- ప్రతిహింస చట్రంలోనే కూరుకుపోవడం, ఇరుక్కుపోవడం ఎవరికీ ఆమోదయోగ్యంకాదు. దాన్నుంచి బయటపడడమే శ్రేయస్కరం. ●

గుంటూరు వార్త



# రానుంది మళ్లీ వైకాపా ప్రభుత్వమే

## -డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే ఏర్పడబోతోందని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలరావు జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈనెల 7న వైకాపా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'జయహో బిసి వెనుకబడిన కులాలే వెన్నెముక' మహా సభ ఏర్పాట్లను ఆదివారం డిప్యూటీ సిఎం బూడి



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో 'జయహో బిసి' మహాసభ ఏర్పాట్లను పరిశీలించి మంత్రులతో చర్చిస్తున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



ముత్యాలనాయుడు, తన సహచర మంత్రులతోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశం కోసం రాష్ట్రంలోని బిసిలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. జయహో బిసి సభకు సంబంధించి 26 జిల్లాల్లోని ప్రతి బిసి సోదరుడికి ఆహ్వానం పంపినట్టు తెలిపారు. బిసిల సంక్షేమంపై ప్రతిపక్షనేతగా ఉన్నపుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో డిక్లరేషన్ ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో సింహభాగం బిసిలకే దక్కుతోందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బిసిలకు రాజకీయంగా ఇలాంటి స్థానాన్ని కల్పించలేదన్నారు. రాష్ట్రంలో బిసిలకు సిఎం జగన్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. కాగా జయహో బిసి సభలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

# 'డిజిటల్ రూపీ వినియోగం ప్రారంభం అభినందనీయం'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ రూపీ వినియోగాన్ని ప్రారంభించి మరో నవశకానికి నాంది పలికిందని అవగాహన సంస్థసభ్యులు ప్రకటించారు. డిజిటల్ రూపీతో లావాదేవీల ఖర్చు తగ్గుతుందని,అధీకృత నెట్‌వర్క్‌ల పరిధిలో లావాదేవీలన్నీ ప్రభుత్వం ఇట్టే తెలుసుకోగలుగుతుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ప్రతిదీ చట్టానికి లోబడి సాగుతుందని,దేశంలోనికి డబ్బు ఎలా వస్తుంది,ఎలా పోతుందన్న దానిపై ప్రభుత్వానికి నియంత్రణ ఉంటుందని తెలియజేశరు. ప్రపంచంలో సామర్థ్యం తేవడానికి కేంద్ర బ్యాంక్ డిజటల్ కరెన్సీ ప్రోద్భలమిస్తుందని సంస్థసభ్యులు ప్రకటించారు.

# అర్హులందరూ ఓటర్లుగా నమోదుకు ఏర్పాట్లు

## -టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**గుంటూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో స్పెషల్‌క్యాంపెయిన్‌డే లో భాగంగా బిఎల్ఓలు అందరూ తమ తమ పోలింగ్ స్టేషన్‌పరిధిలో 18నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా సంబంధిత ఫారాలతో పోలింగ్ స్టేషన్ల వద్ద అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్‌క్యాంపు కార్యాలయం నుంచి ఈఆర్ఓలు , ఏఈఆర్ఓలతో కలెక్టర్



టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత మాసం 9వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయటం జరిగిందని, ఆ మేరకు ఈనెల 8వ తేదీ నాటికి ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తికావాల్సి ఉందన్నారు. కావున బిఎల్ఓలు వారి పోలింగ్ స్టేషన్ పరిధిలోని 18 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన వారందరినీ బిఎల్ఏల సహాయంతో ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు.. అలాగే మృతిచెందిన వారి పేర్లను తొలగించేందుకు చర్యలు



తీసుకోవాలన్నారు. జిల్లాలోని 7 విశ్వఇద్యాలయాలు, 264 కాలేజీలు, 181 ఇంటర్‌మీడియట్ కాలేజీల్లో18 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన వారిని, మిగిలిన ఏజ్ గ్రూప్ వారిపై దృష్టిపెట్టి ఓటరుగా నమోదు చేసేందుకు కాలేజీ అంబాసిడర్లను, నోడల్ అధికారులనను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఓటరుగా నమోదు చేయించుకునేందుకు ప్రతి కాలేజీలో ఫెసిలిటేషన్‌సెంటర్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. మొబైల్ యాప్ ద్వారా అర్హత కలిగిన వారు ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ నుంచి నమోదుచేసుకునేందుకు కూడ వెసులుబాటు ఉందన్నారు. డిసెంబర్8వ తేదీతో ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి అవుతున్నందున బిఎల్ఓలు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు



సమన్వయంతో విధులునిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రత్తిపాడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని నల్లపాడు పోలింగ్ స్టేషన్ నెంబర్64,65 మరియు 71 నుంచి 74 వరకు పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. రిజిస్టర్లను, ఫారం-6,7 మరియు 8 లను పరిశీలించి తగుసూచనలు జారీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులు సంబంధిత డాక్యుమెంట్లను భద్రంగా ఉంచుకోవాలన్నారు.. పోలింగ్ స్టేషన్ల పరిశీలనలో జిల్లాకలెక్టర్‌తోపాటు గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రవికుమార్ ఏకగ్రీవం




**అమరావతి, డిసెంబర్4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల జరిగిన కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్నికల్లో కె.రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈసంద ర్భంగా రవి కుమార్ మాట్లా డుతూ, బ్యాంకింగ్ రంగంలో రెండో అతిపెద్ద ట్రేడ్ యూనియన్ కు మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నిక కావటం గర్వంగా ఉంద న్నారు.. ఈ బాధ్యతలను ఆఫీసర్స్ అభివృద్ధి కోసం, కెనరా బ్యాంకు నంబర్‌వన్ స్థాయికి చేరుకునేలా కృషిచేస్తామన్నార. ఈసందర్భంగా సెంట్రల్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు ప్రకటించి వారికి అభినందనలుతెలిపారు.. లండన్‌లో జరిగిన ది బ్యాంకర్ ప్రపంచ బ్యాకింగ్ శిఖరాగ్ర సమావేశంలో భారతదేశం నుంచి బ్యాంక్ ఆఫ్ ది ఇయర్ 2022గా ఎండి అండ్ సిఇఒ ఎల్‌వి ప్రభాకర్ అవార్డు అందుకోవటం హర్షణీయమని పేర్కొన్నారు. కెనరా బ్యాంకు సాధిస్తున్న విజయాల్లో తమ ఆఫీసర్స్ పాత్ర కీలకం అని పేర్కొన్నారు.

# వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శిగా సమీఉల్లాహ్‌బేగ్ నియామకం



గుంటూరు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శిగా గుంటూరు నగరానికి చెందిన సమీ ఉల్లాహ్‌బేగ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ అన్యాక్రాంత మవుతున్న వక్ఫ్ భూములను పరిరక్షించి నిరుపేద ముస్లీం సోదర సోదరీమణులకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు కృషిచేస్తానని స ్పష్టంచేశారు.ప్రభుత్వం పేద ముస్లీంలకు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా 11వ వార్డులోని మత పెద్దలు సమీఉల్లాహ్‌బేగ్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం ముస్లీం పెద్దలు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మత ప్రార్ధనలు చేశారు.కార్యక్రమంలో రహమాన్ బేగ్,ఆఫ్సర్,హాజీ రహంతుల్లాహ్,ముజీబ్ బేగ్,సైఫతుల్లాహ్,రహమతుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు జనసేన నేతల సత్కారం



గుంటూరు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : అంగవైకల్యమున్నప్పటికీ సాధారణ పౌరులకు తీసిపోని విధంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని జనసేన పార్టీ నగర సంయుక్త కార్యదర్శి కొత్తకోట ప్రసాద్ పేర్కొన్నారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగుల్ని జనసైనికులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూజనసైనికులు సమాజం పట్ల తమవంతు బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం స్వయంకృషితో పైకొచ్చి లాలాపేటలో స్వంతంగా ప్రింటింగ్ యూనిట్ నడుపుతున్న దివ్యాంగుడు అందే సాంబశివరావును జనసేన నేతలు ఘనంగా సత్కరించారు. 32వ వార్డు జనసేన అధ్యక్షులు చందు శ్రీనివాసరావు ,సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# 6న అంబేడ్కర్ మహాపరి నిర్వాణ సభ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ మహాపరి నిర్వాణ సభను ఈనెల 6వ తేదిన నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ తెలిపారు.ఉదయం 11గంటలకు వర్సిటీలోని డైక్‌మన్ ఆడిటోరియంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సభకు ముఖ్యఅతిధిగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ హాజరుకానున్నారని చెప్పారు.గౌరవాతిధులుగా రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ,యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్,ఇతర అధికారులు,కోఆర్డినేటర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# శ్రీరామనామ క్షేత్రంలో భగవద్గీత కంఠ పోటీలు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీరామనామ క్షేత్రంలో ట్రస్టుసభ్యులు రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శ్రీరామకోటి మహోత్సవాల సందర్భంగా బాలబాలికలకు వార్షిక కంఠపాఠ,చిత్రలేఖనం,భక్తిగీతాల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పలు ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ సత్తా



చాటారు.న్యాయ నిర్ణేతలుగా పలు రంగాల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లీలాసుందరి మాట్లాడుతూ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ఉత్సవాల్లో సర్వసభ్య సమావేశం రోజు బహుమతి ప్రదానం జరుగుతుందని తెలిపారు.90వ శ్రీరామకోటి మహోత్సవాలు అంగరంగ వైభవంగా డిసెంబర్ 10నుంచి 15వ తేది వరకు జరుగుతాయన్నారు.అనేక మంది ప్రముఖులు బాల బాలికలకు ఆశీర్వచనాలు తెలిపారు.

# రంగా ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతాం



తుళ్లూరు, డిసెంబర్4, ప్రభాతవార్త: వంగవీటి మోహనరంగా ఆశయ సాధనే లక్ష్యంగా కాపునాడు పనిచేస్తుందని తాడికొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు దాసరి రంగారావు అన్నారు. కాపునాడు సంఘం పటిష్టతలో భాగంగా ఆదివారం నియోజకవర్గ తొలి పర్యటన తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామం నుంచి ప్రారంభించారు. తొలుత వెంటశ్వేరస్వామి ఆలయంలో కాపునాడు సంఘం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటపాలెం గ్రామ కాపునాడు అధ్యక్షుడిగా చింతల తిరుపతి వీర వెంకయ్యను నియమిస్తున్నట్టు దాసరి రంగారావు ప్రకటించారు. గాదె నాగేశ్వరరావు, పాలకాయల సురేష్, సూరంసెట్టి శ్రీనివాసరావు, కడియాల సాయితేజ, అడుసుమల్లి శ్రీనివాసరావు, పాలకాయల శ్రీనివాసరావు, అమ్మిశెట్టి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# యర్రబాలెం జనసేన కార్యాలయం ప్రారంభం



తాడేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : యర్రబాలెం జనసేన పార్టీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.ఆదివారం జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. జనం కోసం జనసేన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.డిసెంబర్ 6వ తేది నుండి జనంలోనికి జనసేన కార్యక్రమం ఉంటుందన్నారు.యర్రబాలెంలో జనసేనతో కలసి పనిచేసే ఉద్దేశ్యంతో గ్రామానికి చెందిన కోలా కిరణ్,పరిశినేటి వేగేష్,మండూరు శ్రీను,నల్లబోతుల నాగమ్మ,కోలా భాగ్యరాజు,తుళూ ్రరు బాల అంకమ్మరావు,తులసమ్మ తదితరులు పార్టీలోచేరారు.మంగళగిరి తాడేపల్లి నగర అధ్యక్షులు వెంకట మారుతీరావు,చవ్వాకుల కోటేష్‌బాబు,పర్వతం మధు,బడే కోమలి,వాసా శ్రీనివాసరావు,సామల నాగేశ్వరరావు,పసుపులేటి శ్రీనివాసరావు,బత్తినేని అంజయ్య,వజీర్ భాషా ,సాయి నందన్,సాయి గోపి,జొన్నాదుల పవన్‌కుమార్,మేకల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పునీత ఫ్రాన్సిస్ శౌరీ దేవాలయం పండుగ



పెదనందిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : పునీత ఫ్రాన్సిస్ శౌరి దేవాలయం పండుగ పెదనందిపాడు మండలం కాట్రపాడు గ్రామంలో ఘనంగా నిర్వహిం చారు. వాక్యోప దేశకులు రెవ.ఫాదర్ బి.విజయరాజు పాస్టర్ సెంటర్ డైరెక్టర్ విజయవాడ మేత్రాసనం మాట్లాడుతూ పునీత ప్రాన్సిస్ శౌరి రాజు కీ.శ.1506 ఏప్రిల్ 7వ తేదిన స్పెయిన్ దేశంలో జన్మించిన శౌరి రాజు పిన్నివయస్సు నుండి దేవుని పట్ల భయభక్తులు కలిగి జీవిస్తూ యుక్తవయస్సులో ఎన్నో దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో సువార్త బీజాలు వెదజల్లారని అన్నారు. శౌరి రాజు పండుగ సందర్భంగా దేవుని పాటలతో ప్రార్ధనలతో దేవాలయంలో పండుగ జరుపుకున్నారు.స్థానిక విచారణ గురువులు రెవ.ఫాదర్ పూదోట తోమాస్,క్రైస్తవ సంఘ పెద్దలు,విశ్వాసులు పాల్గొన్నారు.

# శ్రావ్యంగా సాగిన అనిరుద్ గాత్ర కచేరి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నెలవారీ కార్యక్రమంలో భాగంగా శ్రీ త్యాగరాజ స్వామి కళావేదికగా సంస్థ సహాయ కార్యదర్శులు వల్లూరి కృష్ణ కిషోర్,గిరిజా శంకర్‌ల ఆధ్వర్యంలో చెన్నై




కళాకారులు ఈ.ఆర్.అనిరుద్ శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది.వీరికి వయోలిన్ పై విజయవాడ కళాకారులు కుమారి ఏ.కామాక్షి,మృదంగంపై హైదరాబాద్ వాస్తవ్యులు కె.అరవింద్,కంజీర పై చెన్నై ఎస్.హరి కిషోర్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.అనిరుద్ కచేరిలో అనేక వాగ్గేయకార కృతులను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు.వి.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో కళాకారులను సత్కరించారు.

# శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్థానిక అన్నదాన సమాజం ఆడిటోరియం,అమరావతిరోడ్డు వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం, గుంటూరు అధ్యక్షులు మద్దు వెంకటస్వామి బృందం,గుంటూరు నగర సంగీత సంస్థలు సంయుక్తంగా ఆదివారం సాయంత్రం అన్నదాన సమాజ ప్రాంగణంలో శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి వేడుకలు



వైభవంగా నిర్వహించారు.ఎం.ఎస్.బాబు బృందం నరసరావుపేట నిర్వహణలో బేబీ కె.భవాని స్వాగత నృత్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం గాయనీ గాయకులు సిహెచ్ స్టాలిన్,కె.బాబురావు,తాళ్ళూరి సుధీర్,ఐ.సుబ్రహ్మణ్యం,హేమంత్,బి.భారతీ కుమారి సుఖీ,ఎస్‌కె.బంగారుపాప,మధురమైన ఘంటసాల గీతాలను మధురంగా గానం చేశారు.కీబోర్డు పై ఎం.ఎస్.బాబు,పెరుమాళ్ళు, తబల పోలేశ్వరరావు,పి.ధానీ,రిథమ్స్ రత్నం చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభా కార్యక్రమంలో సభాధ్యక్షుడు,ముఖ్యఅతిధులు విశ్రాంత జిల్లా రెవెన్యూ అధికారి,అదనపు జిల్లా మెజిస్ట్రేట్ చంద్రశేఖరరావు,గుంటూరు కస్టమ్స్ అసిస్టెంట్ కమీషనర్ రవికుమార్,మేకల రవీంద్రబాబు తదితర ప్రముఖులు పాల్గొని సన్మాన గ్రహీతలైన ఏపిఎస్‌టిసి బాబురావు,విశ్రాంత టుబాకో బోర్డు ఉద్యోగి డిజి బాలస్వామిలను అభినందించి సత్కరించారు.సంస్థవారు అతిధులను,కళాకారులను ఘనంగా సత్కరించారు.ఆర్కెస్ట్రా ఈవెంట్ మేనేజర్,స్వామి వందన సమర్పణ చేశారు.

# ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక అధ్యక్షునికి ఘన సత్కారం



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఘంటసాల పాటలను ఒక ఉద్యమంగా ప్రజల్లోకి తీసుకెళుతూ శతాబ్ది గాయకుడు ఘంటసాల పేరుతో ఊరూరా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోట వెంకటేశ్వరరెడ్డి సేవలు అనన్యమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఘంటసాల శతజయంతి వేడుకల్లో పాల్గొన్న గాయనీ గాయకులు,అవగాహన సంస్థ సభ్యులు కొనియాడారు.అవగాహన సంస్థ కారా ్యలయంలో శతజయంతి సందర్భంగా ప్రముఖ గాయకుడు,విశ్రాంత అధ్యాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి ని పలువురు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా వందలాది చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాజీవన రంగాల్లో విద్య, అక్షరాస్యత, ఆరోగ్యం,పర్యావరణ తదితర విషయాల్లో విస్తృతంగా ఇప్పటికే పనిచేస్తున్న కోట ఎందరికో స్ఫూర్తినిస్తున్నారన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశవిదేశాల్లో ఘంటసాల పాటలను యువతరానికి అందిస్తూ ఘంటసాల అభిమానుల్లో ఉత్సాహం నింపుతున్నారన్నారు.కార్యక్రమంలో గాయకులు డిటి సాయిబాబు,కృష్ణారావు,నరసింహారావు,పింగళి భాగ్యలక్ష్మి,తదితరులు వారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

## యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**- రాష్ట్ర ఛైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి**

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విధంగా అన్ని రాజకీయ పార్టీలో ఆలోచన చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఛైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి డిమాండ్ చేశారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం యానాదులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షలు పైగా యానాదులు ఉన్నారన్నారు. రాజకీయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీని ఇవ్వాలన్నారు. గిరిజనుల్లో బోయలను చేర్చాలనే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో యానాదులకు ప్రత్యేక ఆదార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం యానాదుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా మేకల శ్రీనివాస చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షుడిగా కెసి పెంచలయ్య, ప్రధానకార్యదర్శిగా యందేటి వెంకటసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాకాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారిగా ఆవుల మడుగు కళావతి, గౌరవ సలహాదారుగా మాకాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేవూరు సుబ్బారావు, శ్రీమంతుల రామయ్య, మానికల వెంకటలక్ష్మీ, తలపల సాంబయ్య, కొమరగిరి సూరిబాబు, మేలికా అంజమ్మ, మలికి చెంచయ్య, రాపూరు కృష్ణయ్య, ఆవుల మడుగు చెంగ్రాయులు, బిందుశ్రీ, యల్లంపల్లి శ్రీనివాసులు, పోట్లూరి హనుమంతరావు, తిరువెళ్ళ శ్రీను, సంయుక్త కార్యదర్శులుగా కమల, కళ్యాణి, సురేంద్ర, కుప్పం, ఉష, శివయ్య, అంకమరావు, మురళి, రమ్య, ఏడుకొండలు, కలుగోలమ్మ, భాస్కరారవు, శంకర్, బాబూరావు, ఇంకా పలు విభాగాలకు సభ్యులను నియమించారు.

## పిహెచ్‌సీ సేవలను విస్తృతపరచాలి

**- జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు**

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను విస్తృతపరచాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు సూచించారు. మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి పిహెచ్‌సీ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పిహెచ్‌సీ ద్వారా సేవలు సక్రమంగా అందిస్తున్నారా?లేదా? అనే విషయాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు.



మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సాధారణ ప్రసవాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఇప్పటికే 17సాధారణ ప్రసవాలు జరిగినట్లు సిబ్బంది వివరించారు. పుట్టి శిశువులు ఆరోగ్యవంతంగానే ఉంటున్నారని, మెరుగైన వైద్య సేవలను అందిస్తుండడం వల్లే రోగులు ఇక్కడకు వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సిబ్బంది చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు దేవి, రాజ్యలక్ష్మి, వైద్యాధికారి శివగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర బైక్‌ర్యాలీ

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో సోమవారం హనుమద్వ్రత ఉత్సవాలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఆదివారం పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి వెనుకవైపున ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శ్రీ వీరాంజనేయస్వామివారి ప్రతిమకు



గ్రామోత్సవం నిర్వహించారు శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణంలో పలు ప్రధాన రహదారుల్లో సాగింది. కాషాయ జెండాలనుచేతబూని భక్తులు జై శ్రీరామ్...జైజై వీరాంజనేయ అనే నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి లక్ష్మణరామాచార్యులు, అల్లం సాంబయ్య, దేవరాజన్, పరాశరం రంగవల్లి, కలపాల శ్రీనివాసరావు తదితరులు నాయకత్వం వహించారు.

## కన్నుల పండువగా శ్రీకంఠమహేశ్వరస్వామి శిలా విగ్రహ స్థిర ప్రతిష్టా మహోత్సవాలు

**కొల్లిపర, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మున్నంగిలో గౌడసంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీకంఠమహేశ్వరస్వామి శిలా విగ్రహ స్థిర ప్రతిష్టా మహోత్సవాన్ని ఆదివారం కన్నుల పండువగా జరిగింది. తొలుత విగ్రహాల ప్రతిష్టను పురస్కరించుకుని శ్రీకంఠ మహేశ్వరస్వామి సురమాంబ, కౌండిన్య మహర్షి, వనం ఏల్లమ్మ తల్లి, వనం మైసమ్మ దేవతల విగ్రహాలకు దంపతుల చేత మహాశాంతి హోమం, నవగ్రహపూజ, అష్టదిక్పాలక, పంచలోక



పాలక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విగ్రహాల ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని చూడటానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శిఖర ప్రతిష్టను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్‌షెల్టర్ ఏర్పాటుకు దాతలు ముందుకు రావటం అభినందనీయం

**తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ ఏర్పాటుకు దాతలు ముందుకు రావటం అభినందనీయమని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పిడపర్తి వారిపాలెం కరకట్ట సమీపంలో జొన్నల శివారెడ్డి, జొన్నల శివశంకరా



ఒడ్డి ఆద్వర్యంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న నూతన బస్‌షెల్టర్ నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు సద్మావతి, తహశీల్ధార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, నాయకులు కళ్ళం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, ఆరిమండ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

**దుర్గి, నవంబర్ 4, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని పలువురు సినీ ప్రముఖులు ఆదివారం దర్శించుకున్నారు. ప్రముఖ దర్శక నిర్మతలు నక్కిన త్రినాధరావు, కీర్తి సురేష్, దాసరి కిరణ్‌కుమార్, పులుసు సత్యారెడ్డి, వెంకటేశ్వర్లు,



రవింద్రరెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ప్రముఖులను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు అమ్మవారి ప్రతిమలను, తీర్ధ ప్రసాదాలను అందించారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు

**రేపల్లె, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసిఏ) సేవలు ఎనలేనివని ప్రవాసాంధ్రుడు పరిమి బాలాజీ అన్నారు. ఎంసీఎ ఆధ్వర్యంలో గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో జరుగుతున్న ఉచిత బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా తరగతులు, కట్టుశిక్షణా



తరగతులను ఆదివారా ఆయన సందర్శించి మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎటువంటి రుసుము లేకుండా బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా తరగతులు నిర్వహించడం, అదేవిధంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఎంసీఎ నిర్వహిస్తున్న సమాజ సేవా కార్యక్రమాలకు భవిష్యత్‌లో మరింత ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పరిమి బాలాజీని ఎంసిఏ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, సభ్యులు వాసుదేవరావు, ప్రసాద్, రాజేశ్వరరావు, బుచ్చిబాబు, కోచ్ రవి, టైలరింగ్ శిక్షకురాలు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా ఉత్సవాలు ప్రారంభం

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమద్వ్రత వేడుకలకు ఆదివారం రాత్రి అంకురార్పణ చేశారు. తొలుత శాస్త్రోక్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి ఉత్సవ మూర్తులను వేంచేపుచేశారు. విశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనము తదితర పూజా



కార్యక్రమాలతో ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న ఉభయదాతలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్ దంపతులు ఉత్సవాల్లో పాల్గొని పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## నూతన పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలోని గంగిరెడ్డిపాలెంలో సంగం డెయిరీ నూతన పాల శీతలీకరణ కేంద్రాన్ని డెయిరీ పాలక వర్గ సభ్యులు ఆదివారం ప్రారంభించారు. 20వేల లీటర్ల సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కేంద్రానికి రాజుపాలెం, బెల్లంకొండ, పిడుగురాళ్ళ,



క్రోసూరు, మాచవరం మండలాల్లోని సుమారు 110 పాల సేకరణ కేంద్రాల్లో సేకరించిన పాలను ఈ కేంద్రంలో శీతలీకరిస్తారన్నారు. డెయిరీ ప్రధాన ప్లాంటుకు దూరంగా వున్న జిల్లా పశ్చిమ ప్రాంతమైన పల్నాడు పరిధిలోని పాలకేంద్రాలకు పాలుపోసే పాడిరైతులకు ఈ శీతలీకరణ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. రోజువారి ఈ ప్రాంతంలోని పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రస్తుతం సగటున 12నుండి 14వేల లీటర్ల పాలసేకరణ జరుగుతుందన్నారు. పాల నాణ్యత మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా ఈ శీతలీకరణ కేంద్రం ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పులుకూరి శ్రీనివాసరావు, వలేటి ధర్మారావు, కంచర్ల శివరామయ్య, పోపూరి శేషగిరికుమారి, పలువురు అధికారులు, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మాదిగ ఉద్యోగులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి సహకరించుకోవాలని జిల్లా అధ్యక్షుడు వంగూరి అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కుమ్మరగుంట కృపారావుమాదిగ అధ్యక్షత వహించారు. జనవరి 8వ తేదీన



అనంతపురంలో జరిగే మాదిగ ఉద్యోగుల సంక్షేమ సమితి జాతీయ సమావేశానికి జిల్లాలోని మాదిగ ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు. పొన్నూరు నియోజకవర్గంలో సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారులు పులి ప్రభుదాసు, కె.విజయప్రసాద్ మాదిగ, టి.వరప్రసాద్ మాదిగ, ఎ.రత్నరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కొణిజేటి ఆశయసాధనకు కృషి చేయాలి

**- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు బాపనపల్లి**

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు అన్నారు. స్థానికంగా ఆదివారం జరిగిన కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్యుల



సంక్షేమానికి కొణిజేటి రోశయ్య విశేషంగా కృషి చేశారన్నారు. పొన్నూరులో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన అపరకర్మశాలకు కొణిజేటి రోశయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆర్యవైశ్యులకు విశేషమైన కీర్తి ప్రతిష్టలు తెచ్చే విధంగా వ్యవహరించిన ఏకైక నాయకుడు కొణిజేటి రోశయ్య మాత్రమేనన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఏ పదవి అలంకరించినా ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. అత్యధిక పర్యాయాలు రాష్ట్రంలో శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే సాధ్యమైందన్నారు. వర్ధంతి సందర్భంగా పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవ్వారు వెంకటేశ్వరరావు, రావిపూడి సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలినేనిని కలిసిన మందపాటి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** పేద ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో అత్యధిక సీట్లు గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు మందపాటి శేషగిరిరావు అన్నారు. ఒంగోలు పరిశీలకుడిగా నియామకం అయ్యాక మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిశారు. నియోజకవర్గ పరిస్థితులపై శ్రీనివాసరెడ్డితో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అందరం కలిసి పనిచేద్దామని మందపాటి బాలినేనికి వివరించారు. నియోజకవర్గంలోని సమస్యలను, పార్టీ కేడర్ తదితర విషయాలపై వారిరువురు చర్చించినట్లు తెలిసింది.



## న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత పిల్లల వైద్య శిబిరం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు గ్రామంలో న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం నందు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ కె.రాజశేఖర్ మాట్లాడుతూ న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ నేతృత్వంలో గ్రామంలో పిల్లలకు ఉచితంగా



వైద్య పరీక్షలు చేసి మందులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరం నందు డాక్టర్ కె.రాధికా రాజశేఖర్, డాక్టర్ కెటిఎస్ శ్రీనివాస్, డాక్టర్ అశోక్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు రావూరి ఏసుదాసు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన జ్ఞానదివ్య తెనాలి ప్రాంతానికే గర్వకారణం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** కామన్ వెల్త్ ఫవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నాగం జ్ఞానదివ్య తెనాలి ప్రాంతానికే గర్వకారణమని ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు పేర్కొన్నారు. ఇటీవల న్యూజిలాండ్ రాజధాని ఆక్లండ్‌లో జరిగిన కామన్ వెల్త్ ఫవర్ లిఫ్టింగ్ పోటీలలో మూడు బంగారు పతకాలతో సహా మొత్తం నాలుగు పతకాలు సాధించిన తెనాలి మండలం, కఠెవరం గ్రామానికి చెందిన ఫవర్ లిఫ్టర్ నాగం జ్ఞానదివ్య అభినందన సత్కార కార్యక్రమం శ్రీకృష్ణదేవ రాయ ఎడ్యుకేషన్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఆదివారం



ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన జ్ఞానదివ్య పట్టుదలతో, సాధనతో ఫవర్ లిఫ్టింగ్ క్రీడారంగం నందు రాణిస్తూ అనేక విజయాలతో పతకాలు కైవశం చేసుకోవడం అభినందనీయమన్నారు. మహిళలు జ్ఞానదివ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జ్ఞానదివ్య ఉన్నత చదువు తమ విద్యా సంస్థల్లో ఎక్కడ చదువుకున్నా ఉచితంగా ఆమెకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించి దేశానికే గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారిణి నాగం జ్ఞానదివ్య మాట్లాడుతూ తమ విజయాన్ని తమ విజయంగా భావిస్తూ సత్కారం చేస్తున్న కేపా అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు జ్ఞానదివ్యను ఘనంగా సత్కరించారు. ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు రూ.5వేలు నగదును, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ప్రోగెసివ్ అసోసియేషన్ సభ్యులు రూ.5వేలు నగదు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ సభ్యులు తాడికొండ చిన్నబ్బాయి, బొల్లిముంత అమరేశ్వరరావు, బొల్లిముంత కృష్ణార్జునరావు, బర్మా రామకోటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కోశాధికారి అడపా సంపత్‌రాయుడు, విష్ణుమొలకల శివన్నారాయణ, తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో కనపర్తి డేవిడ్‌కు సత్కారం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** తెనాలిలో జరుగుతున్న శకపురుషుడు ఎన్టీఆర్ జయంతి మహోత్సవాల్లో ఆదివారం ప్రముఖ రచయిత, కళాకారుడు, కనపర్తి డేవిడ్‌ను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.మధుసూధన్‌కుమార్, సిహెచ్ వెంకట్రావులు ఎన్టీఆర్ రాజనీతిపై



ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, కె.శ్రీనివాస్, జగన్, ఎం.రాఘవరావు, డి.భాస్కర్, ఎం.వెంకటేశ్వరరావు, కె.రత్నాకర్, మధుకర్, బెన్‌హర్, ప్రకాష్, గాయని కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** పట్టణంలోని 30వ వార్డులో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు, దోపిడీపై ఆయన విరుచుకుపడ్డారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు సామాన్య మానవుడిని బాధించే అంశాలని, పేదలకు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో



ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత మాజీ సిఎం రోశయ్యకు ఘన నివాళి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత నేత కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ ఆధ్వరయంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో రోశయ్య చిత్రపటానికి ఆదివారం ఘన నివళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ



అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల జాతికి, కీర్తి ప్రతిష్టలు అందించిన రోశయ్య భీష్మాచార్య బిరుదాంకితుడని, రాజకీయ రంగంలో నీతి నియమాలు పాటిస్తూ, అజాత శుత్రువుగా ఉత్తమమైన రాజకీయాలు ఈ రాష్ట్రానికి అందించిన రోశయ్య మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. మున్సిపల్ కార్యాలయానికి కొణిజేటి రోశయ్య పేరు నామకరణం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు, తెనాలి మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కొల్లా గురునాధగుప్తా, చుండూరు సాయి, వెచ్చా నాగరాజారావు, తూనుగుంట్ల సుబ్బారావు, ఏ.పూర్ణచంద్రరావు, కె.సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైడ్స్ ఆధ్వర్యంలో 6న అంబేద్కర్ వర్ధంతి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** మండల పరిధిలోని మల్లెపాడు గ్రామంలో రూరల్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంస్థ డైరెక్టర్ తురిమెళ్ళ మోహన్‌రావు వినూత్న రీతిలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం తెలిపారు. మున్సిపల్ రిటైర్డ్ టీచర్ టి.అనసూయమ్మ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాదులు, అంబేద్కర్ వాదులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో సి.హెచ్.ఇజ్రాయిల్, గుమ్మడి ప్రకాశరావు, న్యాయవాదులు కంచర్ల కోటేశ్వరరావు, గుంటి సురేష్‌బాబు తదితరులుపాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**నాదెండ్ల, డిసెంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు గత 51రోజులుగా సప్తపది గీతా



పారాయణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆఖరిరోజైన ఆదివారం ముగింపుసందర్భంగా ప్రత్యేకపూజలు, భారీ అన్నదానాన్ని ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్2 తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఇంచార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని స్వామి వారిని ప్రత్తిపాటి వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటి వారు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## మాజీమంత్రి ప్రత్తిపాటికి ధన్యవాదాలు తెలియచేసిన బీసి సాధికారిక సమితి రాష్ట్ర నాయకులు

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులుగా నియమితులైన దామర్ల మనోహర్, యస్వి సాయిబాబాలు ఆదివారం మాజీమంత్రి,





రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర బీసి సాధికారక సమితి రాష్ట్ర సభ్యులుగా దామర్ల మనోహర్(పద్మశాలి) యస్వి(దూదేకుల) సాయిబాబు గార్లు నియమితులయ్యారు. ఆదివారం ప్రత్తిపాటి నివాసంలో మాజీమంత్రి ప్రత్తిపాటిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటివారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఇచ్చిన భాధ్యతను అంకిత భావంతో నిర్వర్తిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని వారికి అభినందనలు తెలియచేశారు.

## జయహో బిసి మహసభను విజయవంతం చేయండి

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకుడు విడదల గోపి**

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున విజయవాడలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న జయహో బీసి మహసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నరసరావుపేట సెంటర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ మేరకు జయహో బీసి మహసభ పోస్టర్‌ను వైసిపి నాయకుడు విడదల గోపి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, జిల్లా కార్యదర్శి రాచమంటి చింతారావు, తదితర బీసి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని



బ్యాక్‌బోన్ అని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఎవ్వరూకూడా బీసిలకు ఎంఎల్ఎ టికెట్ ఇవ్వలేదని, కానీ జగనన్న రజనమ్మకు టికెట్ ఇచ్చి మంత్రిగా కూడా సముచిత స్దానం కల్పించారన్నారు. 56 బీసి కార్పోరేషన్‌లు ఎర్పాటు చేసి ఛైర్మన్, డైరక్టర్ పదవులు ఇచ్చారన్నారు. బీసీలకు వెన్నుము విరగగొట్టిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. గత మూడున్నర సంవత్సరాలుగా బీసిలకు ఏమేమి చేశామన్నది ముఖ్యమంత్రి వివరిస్తారని, రాబోయే కాలంలో ఏం చేయబోతున్నారు అనేది కూడా తెలియ చేస్తారని అన్నారు. సోదరులందరం కలిసి రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని, శాసనసభ్యురాలిగా విడదల రజిని గారిని గెలిపించుకోవాలన్నారు. ఈ నెల 7వ తేది విజ యవాడ ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు జరగనున్న మహసభలో సర్పంచ్ నుంచి ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, బీసి డైరక్టర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి నరసింహరాజ్, పట్టణ బీసి సెల్ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, నాయకులు కొండవీటి ఆంజనేయులు, వంకధారి శ్రీనుబాబు, జి హనుమంతరావు, నకిరికంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, చల్లా శ్రీను, తన్నీరు వెంకటేశ్వరరావు, రాచపూడి వెంకట్, షేక్ సుభాని, షేక్ బాజీ, మలెల్ల వెంకటేశ్వర్లు, ఇక్కుర్తి పవన్ తదితర నాయకులు పాలొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## సిఆర్ క్లబ్ ఆధ్వర్యంలో ఘంటసాల చిత్రపటానికి ఘన నివాళి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్4, ప్రభాతవార్త:** అమర గాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్దానిక సిఆర్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి సభ్యులు నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, రిటైర్డ్ సిఐ గోరంట్ల నారాయణ, మస్తానయ్య, అబ్బాస్, సిపిఐ



సుబ్బారావు, సత్యానందం, అప్పారావు, యస్ సుబ్బయ్య, కొమ్మనబోయిన రాంబాబు తదితరులు పాల్గొని ఘంటసాల చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం కోణిజేటి రోశయ్యకు నివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, ఎన్‌టీఆర్, గుంటూరుజిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.



**ఆవోపా ఆధ్వర్యంలో**

ఆవోపా ఆధ్వర్యంలో స్దానిక బాపూజి వృద్దాశ్రమంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం స్దానిక చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి వృద్దాశ్రమంలో ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు గారి ఆదేశాల మేరకు ముందుగా కోణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 90శాతం ఆధార్ అనుసంధానం పూర్తిచేయాలి

**యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ఓటు హక్కు కలిగి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి వద్ద నుండి ఫారం 6, మరియు ప్రతి ఓటరు నుండి ఫారం 6బిలు తీసుకొని వాటికి అధార్ అనుసంధాన ప్రక్రియ 90శాతం పూర్తిచేయాలని 96-చిలకలూరిపేట ఎలెక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వసంతబాబు బూత్ లెవల్ అధికారులను అదేశించారు. అదివారం యడ్లపాడు గ్రామంలోని లూధరన్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్‌లు నెంబర్లు 87,88,89,90,91,92,93,94మరియు 95లను తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సదరు బూత్ లెవల్ అధికారులతో చర్చించి పలు సూచనలు సలహాలను అందజేసారు. అయనతోపాటు ఎఇఅర్ఒ, తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, స్దానిక విఅర్‌వోలు, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం తెలుగుజాతికి గర్వకారణం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** తెలుగుజాతికి, భాషకు, సినీ పరిశ్రమకు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంలు వన్నెతెచ్చారని టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక టౌన్‌హాల్లో ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసరావుపేట ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషమన్నారు. ముఖ్యంగా దేశంలోనే ప్రముఖ



శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దీవెనలతో చల్లటి దీవెనలు అందుకునే పల్నాడు ప్రాంతంలో గాయకులకు గౌరవం దక్కిందన్నారు. వేల సంఖ్యలో పాటలు పాడినవారు ప్రతి పాటకు ప్రాణం పెట్టేవారన్నారు. ముఖ్యంగా కళ్యాణ వేంకటేశ్వరస్వామి గురించి వారు పాడిన పాటలు ఎంతో అద్భుతమని ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కార్యక్రమంలో పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డాక్టర్ కట్టా చారులత, డాక్టర్ కట్టా రమేష్, బి.ఆర్.సుశీల్‌కుమార్, ప్రముఖ సంగీత దర్శకులు కోటి, దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం రోశయ్య సేవలు మరువలేనివి

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన శైలి రాజకీయాలలో వశిష్ఠమైనదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రోశయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు స్థాయిలో ఆర్థికశాఖామంత్రిగా బడ్జెట్‌ను రోశయ్య ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఎప్పుడు ఓవర్‌డ్రాఫ్ట్‌కి వెళ్ళలేదన్నారు. ఎందరో ముఖ్యమంత్రుల వద్ద అత్యంత



విశ్వాసపాత్రునిగా రోశయ్య కొనసాగారని ఈ సందర్భంగా తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రంలో రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి రమేష్, విఎస్‌పి సాంబశివరావు, ప్రవల్లిక సత్యం, బత్తుల మురళి, కె.పి.రంగారావు, నిడమానూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనను ఓడించి తీరుతాం

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** వైకాపా పాలనను ఓడించి తీరుతామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం నరసరావుపేటలోని 9, 10 వార్డులో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ వర్గం వారికి ప్రశాంతత లేదన్నారు. ప్రభుత్వ విధానాలు ఎవరికీ మేలు చేయడం లేదన్నారు. ఇదేమి కర్మ



రాష్ట్రానికి పేరుతో ప్రజల వద్దకు వెళ్తుంటే వారి నుండి మంచి ఆదరణ వస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తున్నారని తెలిపారు. వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారని అర్థమవుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో అందించిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో అందిన పథకాలను ప్రభుత్వం నిలిపివేసిందని తమకు ఫిర్యాదులు వచ్చినట్లు డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, కొల్లి బ్రహ్మయ్య, గణేష్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం దాదాసాహెబ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. వివరాలను కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయని తెలిపారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు తెలిపారు. మొదటి మ్యాచ్‌లో చైతన్య జూనియర్ కళాశాల జట్టు, వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు పోటీ పడ్డాయన్నారు. ఈ పోటీలో వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించిందని తెలిపారు. రెండవ మ్యాచ్‌లో కె.ఆర్.కళాశాల జట్టు తన ప్రత్యర్థి ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టుపై విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి హాజరయ్యారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలలో నాగసరపు రామారావు వర్ధంతి

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆదివారం కళాశాల పూర్వ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సుబ్బరాయగుప్తా పాల్గొని మాట్లాడారు. నాగసరపు రామారావు పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎందరికో విద్యాదానం



చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాజ సేవలోనూ ఆయన తనవంతు పాత్ర పోషించారని తెలియజేశారు. ఎందరో పేదలకు అవసరమైన సమయంలో ఆర్థికంగా చేయూతను అందించారని పేర్కొన్నారు. నేటి యువతకు ఆయన మార్గదర్శిగా నిలిచారని తెలియజేశారు. రాజకీయాలలోనూ ఆయన చురుగ్గా పాల్గొనేవారని తెలియజేశారు. అటువంటి వ్యక్తులు చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు. కళాశాల అభివృద్ధిలోనూ నాగసరపు రామారావు చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ సిఎం కోణిజేటి రోశయ్య వర్ధంతి

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమం త్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని వైకాపా కారా ్యలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన



నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి ఎటువంటి వివాదాస్పదం కాని వ్యక్తిగా రోశయ్యకు మంచి పేరు ఉందని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆశ్రమ గదులకు భూమి పూజ

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** కొండమెట్ల బజారు వద్ద గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం వద్ద ఆశ్రమ ప్రధాన గదులకు భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆలయ ప్రధాన సేవకులు మాల్యాద్రి ఆధ్వర్యంలో వాస్తు హోమము నిర్వహించారు. ముఖ్య అతిథులుగా



కమీషనర్ బి. శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్ధార్ పి. తులసీరామ్‌లు హాజరయ్యారు. కొండూరి శేషగిరిరావు, జయవరపు రమేష్, చిట్టెంశెట్టి సరస్వతి, నరసింహరావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు జయప్రదం చేయండి

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఈ నెల 8న జంగారెడ్డిగూడెం కొత్త బస్టాండ్ వద్ద జరగనున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం 29వ మహసభలు జయప్రదం చేయాలని ఈ సంఘ నాయకులు పిలుపుని



చ్చారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో ఈ మేరకు గోడపత్రుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటియు నాయకులు గుంటూరు విజయ్‌కుమార్, కె. హనుమంతరెడ్డి, శివరామకృష్ణ, రాజా, బొంకూరి వెంకటేశ్వర్లు, రంజాన్‌బి, తిరుమల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు పంపిణీ

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** నియోజకవర్గ బ్రాహ్మణ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు ప్రతి నెల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక గుంటి ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో బియ్యం, కందిపప్పు వితరణ చేశారు. దాతలు భాగవతం



జనార్ధానాచార్యులు, నారాయణం ఆనందాచార్యులు, వెలమకన్ని వెంకయ్యశర్మ, అప్పరాజు శాండిల్యలను బ్రహ్మణ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంత్రిరాజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాసరావు, భాగవతుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు రూ.1.5లక్షల చెక్కు అందజేత

**దాచేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** క్షయ వ్యాధి నిర్మూలనకు నిక్షయ మిత్ర కార్యాక్రమంలో భాగంగా శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర శివశంకర్ లోతోటి గారికి ప్రగతి సేవా సొసైటి అధ్యక్షులు చెట్టిపోగు రాజ్‌కమల్, కల్పనా లక్ష ఐదు వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ



సందర్భంగా రాజ్‌కమల్ మాట్లాడుతూ దాచేపల్లి మండలంలోని క్షయ వ్యాది గ్రస్తులను దత్తత తీసుకొని వారిక మందులు, ప్రత్యేక ఆహరం, వ్యాధినిర్మూలన, పౌష్టికాహరం కొరకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ వై. మహాలక్ష్మీ, ఈఓపిఆర్‌డీ, ఎంపిపి, జెడ్పీటిసీ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అమరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయండి

**దాచేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఏఐకేఎస్ 35వ జాతీయ మహాసభలు జరిగే సందర్భంగా జరుగుతున్న రైతు అమరుల జ్యోతియాత్రలో భాగంగా ఈనెల 6వ తేది మంగళవారం నారాయణపురంలోని బంగ్లా సెంటర్ నుండి జరిగే రైతు అమరుల జ్యోతియాత్రలో రైతులు, ప్రజానికం, రైతు శ్రేయోభిలాషులు పాల్గోని జయప్రదం చేయాలని ఆదివారం దాచేపల్లి మండల రైతు సంఘం నాయకులు తెలిపారు.

## ఆగిపోయిన పెన్షన్లను సోమ,మంగళ వారాలలో పంపిణీచేస్తాం

**: మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు**

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** వృద్దులకు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫించన్లు ఇప్పటికి 4 రోజులు గడిచినా ఆందరికీ పంపిణీ కాలేదన్న విషయం విదితమై. ఈ విషయమైమున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు పత్రికా విలేకరులకు వివరణ ఇచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోనే కాకుండా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో అనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు బ్యాంకు ఖాతా కలిగిఉన్న ఇతర మునిసిపాలిటీలలో మరియు



మండలాలలో ఫించన్లు పంపిణీ కాలేదని అన్నారు. సాంకేతిక లోపం కారణంగా ఈ అలస్యం జరిగినట్లు డిఆర్‌డిఎ అదికారులు తెలిపారన్నారు. సమస్యను పరిష్కరించి సోమ, మంగళ వారాలలో బ్యాంక్‌లో సంబందిత మొత్తం జమ అయిన వెంటనే డ్రా చేసి ఫించన్లు పంపిణీ చేస్తామని కమీషనర్ తెలిపారు.

## గొట్టిపాటి అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** పసుమర్రు గ్రామానికి చెందిన గొట్టిపాటి అంజయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం గొట్టిపాటి అంజయ్య పెదకర్మ సందర్భంగా మాజీమంత్రి, జోన్2, ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఇంచార్జి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి ఇంటికి వెళ్లి గొట్టిపాటి అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న అన్నదానానికి దాతలు వేదాంతం సీతారామ అవధాని - శ్రీలక్ష్మి, ఎం.ప్రవీణ్‌కుమార్ - సౌభాగ్యవతి దంపతులు రూ.లక్షా 116లను విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి వారం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని, పొంగళ్ళు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

## మాజీ సిఎం కొణిజేటి రోశయ్యకు నివాళులు

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** స్థానిక గాంధీచౌక్‌లో ఆదివారం తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా బులియన్ మర్చంట్ మాజీ అధ్యక్షులు జవ్వాజి రామ్మోహన్‌రావు, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, వాసవి అమ్మవారి గుడి కమిటీ కార్యదర్శులు కొత్తూరి విశ్వేశ్వరరావు, నోముల వెంకటరమణ, ఆర్యవైశ్య ప్రముఖులు కోట బసవయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పోతుగంటి నరసింహారావు, దేసు శ్రీనివాసరావు, దేవతి శివప్రసాద్, వనమా నాగేశ్వరరావు, కటకం ఆదినారాయణ తదితరులు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రోశయ్య అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.



## జస్టిస్‌కు ఘన సన్మానం

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త** : పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి కళామండలి ముద్దుబిడ్డ, బహుముఖ ప్రజ్ఞాశాలి, చిత్రకారుడు, జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత యునెస్కో అవార్డు గ్రహీత వజ్రగిరి జస్టిస్‌కు సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మాతంగి సాంబశివరావు వ్యవహరించారు. ప్రగతి కళామండలి అధ్యక్షులు కంబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గొప్ప కళాకారులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు పిన్నమనేని పాపులయ్య మాట్లాడుతూ సత్తెనపల్లికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి జస్టిస్ అని కొనియాడారు. కార్యక్రమంలో పత్రి మెమోరియల్ ఘంటసాల కళా నిలయం అధ్యక్షులు గంగారపు వెంకట్రావు, కవి కోకిల శ్రీ గుర్రం జాషువా, సాహితీ సేవా సంస్థ పోసిపోగు ఇర్మియ, చైతన్య కళాస్రవంతి కార్యదర్శి జి.అమర్నాథ్, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు రాంబాబు, విశ్రాంత డిఎస్పీ గంటెల రవికుమార్, కంబాల శ్రీనివాస్, గుజ్జర్లపూడి సురేష్, రావుట్ల సీతారామయ్య, కన్నెగంటి శ్రీనివాసరావు, జవాంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కటకం రామకృష్ణకు అభినందన

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమితులైన కటకం రామకృష్ణను పలువురు అభినందించారు. ఆదివారం పలువురు ఆర్యవైశ్య నాయకులు రామకృష్ణ నివాసానికి వెళ్ళి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు. అభినందించిన వారిలో టిడిపి కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్లు జె.రామ్మోహనరావు, టి.నరసింహారావు, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు నోముల వెంకటరమణ, వేణుగోపాలస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ దేవతి శివప్రసాద్, పార్టీ నాయకులు దేసు శ్రీనివాసరావు, వనమా నాగేశ్వరరావులు ఉన్నారు.



## బాలల హక్కులు, నాయకత్వ లక్షణాలపై అవగాహన

**అమరావతి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండల కేంద్రం నందు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆవరణలో బాలల హక్కులు, నాయకత్వ లక్షణాలపై అవగాహన కార య్రక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్చి ఘనబచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి బాలలకు బాలల హక్కులు – నాయకత్వ లక్షణాల గురించి అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కిషోర్ బాలికలకు జీవన నైపుణ్యాల గురించి చైల్డ్ లైన్ టీం మెంబర్స్ చిన్న కోటేశ్వరరావు వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ విన్నారాసి, సిస్టర్ డియానా, సిస్టర్ రీమా, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు స్పందన కార్యక్రమం

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్‌లో నేడు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ స్పందన కార్యక్రమంలో పాల్గొని బాధితుల నుండి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారని ఆర్డీవో రాజకుమారి తెలియజేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోను అని నిరూపించిన తెదేపా

**- తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్**

**అమరావతి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సంఘాలకు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థలైన బిసి సెల్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ ఇతర అనుబంధ సంస్థలలో పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులకు విజ్ఞప్తి, జయహో బిసి నినాదాన్ని కబ్జా చేయటమే కాకుండా గత మూడున్నర సంవత్సరాలుగా వెనుకబడిన తరగతులకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఉన్న పథకాలకు తిలోదకాలు ఇచ్చి తగుదునమ్మా అంటూ నేడు ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. నాయి బ్రాహ్మణులు మన ఆదరణ పథకాన్ని రద్దు చేసి ప్రభుత్వానికి కట్టిన, డీడీలు రిటన్ చేయకుండా ఆదరణ పథకాన్ని అమలు చేయకుండా సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ నిర్వీర్యం చేయడమే కాకుండా గత మూడు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా మనం పోరాడి సాధించుకున్న నాయి బ్రాహ్మన కార్పోరేషన్ నిర్వీర్యం చేయటం మనందరికీ తెలిసిందేనని తరతరాలుగా చేతివృత్తిదారులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తిస్తే వైకాపా ప్రభుత్వం స్ట్రీట వండర్స్‌గా మార్చటం క్షమించరాని నేరమన్నారు.



## ముగియనున్న కార్పోరేషన్ ఛైర్మన్ పదవులు

**: మోదుగుల ఎద్దేవా**

**పెదకూరపాడు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కులానికో కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, రాష్ట్రంలో ఒక్క పేదవారికి ఒక లోనైనా ఇచ్చిందా అని తెదేపా రాష్ట్ర శాలివాహన సాధికార సమితి సంఘం మెంబర్, పల్నాడు జిల్లా బిసి సంఘం అధ్యక్షులు మోదుగుల చంద్రశేఖరరావు అన్నారు. కార్పోరేషన్ పదవుల కాలం డిసెంబర్ 7 నాటికి పూర్తవుతుందని, ఇన్నాళ్ళు కొనసాగిన కార్పోరేషన్ల ఛైర్మన్లు రాష్ట్రంలో ప్రజలకు ఏం పనులు చేశారని, వారి పదవి కాలం ముగింపుకు రావడం మరో వర్గానికి పదవులు ఇస్తారా, లేకుంటే వీరినే కొనసాగిస్తారా అని ఆశావహులు ఎదురు చూస్తున్నారని, ఉపయోగం లేని పదవులకు ఇంకా ఎంత డబ్బులు ఖర్చు చేస్తారో సిఎం సాగర్ అని చంద్రశేఖర్ అన్నారు.



రాష్ట్రంలో కార్పోరేషన్‌లు ఏర్పాటు చేశారు గానీ నిధులు మాత్రం సున్నా అని చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 57 రకాల కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వారి కి ఒక ఆఫీసు, కారు, ప్రొటెక్షన్ ఖర్చులు తప్ప కార్పోరేషన్లకు నిధులు ఏమైనా ఇచ్చారా అని ఆయన దుయ్యబట్టారు. కార్పోరేషన్ ద్వారా ఒక లోనైనా ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా ఇచ్చారా అని అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు ఏమి చేయలేనప్పుడు కార్పోరేషన్ ఎందుకని ఆయన అన్నారు.

# రాజకీయాల్లో నిబద్ధత కలిగిన వ్యక్తి కొణిజేటి రోశయ్య

**పిడుగురాళ్ళ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** రాజకీయాల్లో ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తి,అపర చాణిక్యుడు,ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ కోలగుట్ల వీరభద్రస్వామి అన్నారు.ఆదివారం పిడుగురాళ్ళ పట్టణంలోని జానపాడు రోడ్డులో కొణిజేటి రోశయ్య ఘంటసాల వెంకటేశ్వర్లు విగ్రహల ఆవిష్కరణకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ కోలకట్ల వీరభద్రస్వామి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాజకీయాల్లో ఎంతో నిబద్ధత కలిగిన వ్యకి అని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని రాజకీయాల్లో రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.అభివృద్ధికి మారుపేరు కాసు కుటుంబమనిఅన్నారు.పల్నాడు వాసులు కాసు కుటుంబానిక ఎప్పడు రుణపడి వుంటారని ఆయన తెలిపారు.కాసు మహేష్‌రెడ్డి తాత బ్రహ్మానందరెడ్డి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి పల్నాడు ప్రజలకు అన్నదాతగా నిలిచారన్నారు.అలాగే మహేష్ తండ్రి కాసు కృష్ణారెడ్డి మంత్రిగా ఉండి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసి పల్నాడు ప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు.ఈనాడు గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి వెయ్యి నడకల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజీ,మంచినీటి పథకం,బైపాస్ రోడ్డు వంటి పథకాలతో చిరస్థాయిగా పలనాడు ప్రజల గుండెల్లో ఉంటారని ఆయన అన్నారు.నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సభ నుద్దేశించి మాట్లాడుతూ రోశయ్య రాజకీయాల్లో ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని రోశయ్య ఒక కులానికో ఒక మతానికో ఆపాదించద్దని రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆనాడు ఆయన నడిచన సభా కార్యాక్రమాలు ఎంతో హుందాగా వుండేవని రోశయ్య అధికార పక్షంలో వునాన ప్రతిపక్షంలో వున్న ఎంతో హుందాగా ఉండే వారని పేర్కొన్నారు.గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.రోశయ్య ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీ గా,ఎంపిగా,మంత్రిగా,ముఖ్యమంత్రిగా,గవర్నరుగా పదవులు ఆరోగ్యంగా అలంకరించిన వ్యక్తి రోశయ్యని పేర్కొన్నారు.అంతే కాకుండా దేశంలోనే 16సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనగ రోశయ్యదని అన్నారు.రాజకీయాల్లో ఉండే ప్రతి వ్యక్తి రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.గుంటూరు పచ్చిమ ఎమ్మెల్యే మద్దాల గిరిధర్ మాట్లాడుతూ రోశయ్య ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్ళాలని ఆర్యవైశ్యులు సేవా ఐకమత్యానికి నిలువుటద్దమని అన్నారు.ఏపి సమాచార హక్కు ఛైర్మన్ రేపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోశయ్య లాంటిగొప్ప వ్యక్తి ఆర్యవైశ్య కుటుంబంలో పెట్టడం మనందరికి గర్వకారణమన్నారు.అలాంటి వ్యక్తు విగ్రహావిష్కరణ పిడుగురాళ్ళ పట్టణంలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు.ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఎన్విరాన్మెంట్ ఛైర్మన్ గుబ్బ చంద్రశేఖర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య లాంటి వ్యక్తి ఆర్యవైశ్యులకు ఆణిముత్యమన్నారు.ఈ కార్యాక్రమంలో పిడుగురాళ్ళ మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకటసుబ్బరావు,కొణిజేటి రోశయ్య తనయుడు శివ సుబ్బారావు,వాసవిసత్ర సముదాయాల ఛైర్మన్ వెంకటేశ్వర్లు,పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు చింత వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.







## విద్యా రంగంపై చేసే ఖర్చు బూడిదలో పోసిన పన్నీరు

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఏటా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ విద్యాలయాలు ఫలితాలు సాధించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాడు నేడు పేరుతో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటమే కాకుండా అవసరమైన వనరులను ఉపాధ్యాయులకు సమకూరుస్తూ సమదుస్తులు దగ్గర నుండి మధ్యాహ్న భోజనం వరకు పౌష్టికాహారంగా అందిస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధించడంలో ఎందుకు విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం వెనుక ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా ఉంటుందని వారి అలసత్వం కారణంగానే విద్యార్థులు వెనుకబడుతున్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం పదవీ విరమణకు వచ్చిన ఎందరో ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లు పెద్ద పెద్ద పదవులలో ఉన్న అధికారులు వీరంతా ఒకపుడు వీధి పాఠశాలలో చదువుకున్నవారే అయితే ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలో అప్పటి పటిమ తగ్గటానికి కారణాలను అన్వేషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేధావులు అంటున్నారు. దీనికి కారణం ఎక్కువ శాతం ఉపాధ్యాయులు వైఫల్యం అనేది నిర్వివాదాంశం. విద్యార్థులను విద్యతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు నేడు విద్యార్థుల జీవితాల కంటే వారి జీవిలే మిన్న అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో సమర్థత కలిగిన ఉపాధ్యాయులు అయినప్పటికీ ఉత్తమ పలితాలు సాధించడంలో ఎందుకు వెనుక పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమకు పిఆర్‌సి పెంచాలని, అలవెన్సులు ఇవ్వాలని, ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధమవుతున్నారు తప్పా విద్యార్థులను పట్టించుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విద్యా వ్యవస్థ నిర్వీర్యమైపోతుందని ఆవేదన వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశల విద్యార్థులకు ధీటుగా ఫలితాలు సాధించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధన సరిగా లేకపోవడం చేత కూలీనాలీ చేసుకుని బతికే సామాన్య ప్రజలు కూడా తమ పిల్లలను కష్టనష్టాలకు ఓర్చి కార్పొరేట్ పాఠశాలలలో చదివిస్తున్నారు. అక్కడ ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువు ఆపేసిన ఎందరో విద్యార్థులు అటు చదువుకో పనికో పనికి రాకుండా రోడ్ల మీద తిరుగుతూ తమ జీవితాలను వ్యర్థం చేసుకుంటున్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎన్ని నిధులు వెచ్చిస్తున్నప్పటికీ ఆ రంగం నిర్వీర్యం అయిపోవడానికి గల కారనాలను అన్వేషించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఓ సమగ్ర నివేదిక తెప్పించి వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికలను మేధావులతో చర్చించి పాఠశాలలను బలోపేతం చేయకపోతే విద్యా రంగం కుదేలవ్వటమే కాకుండా ప్రభుత్వం విద్యా రంగంపై చేసే ఖర్చు బూడిదలో పోసే పన్నీరు అవ్వడం ఖాయమని ప్రజలు అనుకుంటున్నారు. లక్షల్లో జీతాలు తీసుకునే ఉపాధ్యాయులు సైతం వారి ఆత్మసాక్షిగా వారు తీసుకునే జీతానికి తగ్గట్టుగా విద్యార్థులకు విద్యను అందించకపోతే చరిత్రలో దోషులుగా మిగిలిపోతారని సత్యాన్ని గ్రహించాలని ప్రజలు అనుకుంటున్నారు.



## ఘనంగా రోశయ్య ప్రథమ వర్ధంతి

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** తమిళనాడు మాజీ గవర్నర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపి ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాటిపర్తి లోకనాథ్ హాజరై రోశయ్యకు నివాళులర్పించారు. సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోశయ్య రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.మధుసూదనరావు, డి.శ్రీనివాసరావు, పి.లక్ష్మి శివన్నారాయణ, డి.సుబ్బారావు, పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాలు పేదల పాలిట రక్షణ కేంద్రాలు

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతవరంలో కాల్వపల్లి కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం కాల్వపల్లి సాంబిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. గ్రామాల్లో పేదలకు అధునాతన వైద్యసేవలు అందడం చాలా కష్టమని, కాలనీ ఇలాంటి వైద్య శిబిరాల వల్ల వారికి ఎంతో ఉపయోగమన్నారు. గ్రాఆల్లో హెల్త్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్యం కూడా ఇంటి ముందుకే తెచ్చారన్నారు. ప్రతి ఇంటికి వైద్యసేవలు సులభతరం అని ఉగాది నాటికి గ్రామాల్లో వెల్ నెస్ సెంటర్ల నిర్మాణం పూర్తి చేసి ఫ్యామిలీ డాక్టర్ ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్పోరేట్ వైద్య ఖర్చులు అందుకోలేని పేదల కోసం ఆరోగ్యశ్రీ ఎన్నో వ్యాధులను చేర్చిన ఘనత సిఎం జగన్ దేనన్నారు. గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.



## వ్యవసాయానికి ప్రత్యామ్నాయమే పాల ఉత్పత్తి

**బెల్లంకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రైతు భవిష్యత్తు వ్యవసాయంపై గత రోజుల్లో ఆధారపడి ఉండేది కానీ నేడు పరిస్థితులకు పాల ఉత్పత్తిపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని సంగం డైరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగిరెడ్డిపాలెం గ్రామంలో పాల శతలీకరణ కేంద్రాన్ని ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1977 సంవత్సరంలో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి చలవతో సంగం డైరీ స్థాపించడం జరిగింది. నేడు 1400 కోట్ల రూపాయలతో రాబడిని వడగడుతుందని, దీని ద్వారా పాలు పోసే ప్రతి రైతుకు రూ.100 కి రూ.10లు బోనస్ ఇవ్వటం అనేదతి పాల కేంద్రాల సొసైటీలో సంగం ముందుందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో 40 పాల శీతలీకరణ కేంద్రాలు ఆరు లక్షల 75 వేల లీటర్లు సేకరించడం జరుగుతుందని, దీని ద్వారా 150 పైగా పాల ఉత్పత్తి పదార్థాలను తయారు చేసి ప్రజలకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో మరో డైరెక్టర్ వలివేటి ధర్మారావు మాట్లాడుతూ రైతులకు ఇన్సూరెన్స్, పశువులకు ఇన్సూరెన్స్ చేయించి అనుకోని ప్రమాదం జరిగితే ప్రతి రైతుకు రూ.50 వేలు అందిస్తున్నామని ప్రజలు ఈసాధన ఉపయోగించుకోవాలని కోరారు. పాల శీతలీకరణ కేంద్రం మండలంలో ఏర్పాటు చేయడం వల్ల ఇటు బెల్లంకొండ, రాజుపాలెం, మాచవరం, పిడుగురాళ్ళ మండలాల్లోని అన్ని గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరి శ్రీనివాసరావు, శేషగిరికుమారి, డైరెక్టర్‌తో పాటు గంగిరెడ్డిపాలెం సర్పంచ్ వాసుల జగన, సత్తెనపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, సంగం డైరీ జనరల్ మేనేజర్ ప్రసాద్, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## రైస్ మిల్లు ప్రారంభం

**మాచర్ల, డిసెంబరు 4ః** మాచర్ల పట్టణంలోని పాతూరులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకార్తికేయ రైస్ మిల్లును ఆదివారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పీఆరే కె పాల్గొని రిబ్బన్ కట్ చేసి మిల్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, శ్రీనివాసశర్మ, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, వెన్నం వెంకటరెడ్డి, గోపవరపు నాగేశ్వరరావు, ఇన్నారెడ్డి, చెంచిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా రోశయ్య వర్ధంతి

**దుర్గి, నవంబర్ 4, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని దుర్గిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో రోశయ్య చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో అగ్రగణ్యుడు భీష్మచార్య బిరుదు పొందిన కొణిజేటి రోశయ్య జాతికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు అందించారన్నారు. ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి, రా ష్ట్ర ప్రజలకు రోశయ్య ఆయన అందించిన సేవలు మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కపలవాయి అప్పారావు, కపలవాయి వెంకటప్పయ్య, కపలవాయి శ్రీనివాసరావు, కాసుల ప్రసాద్, కాసుల పూర్ణచంద్రరావు, కాసుల లక్ష్మీనారాయణ, పుల్లయ్య, కోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోశయ్య సేవలు మరువలేనివి

**మాచర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్తః** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన ఆదివారం పట్టణంలో రోశయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి [illegible] ఎమ్మెల్యే పీఆర్కే పట్టణంలోని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోశయ్య తన రాజకీయ జీవితంలో మచ్చలేని నేతగా సేవలందించారన్నారు. నేతలు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ ఛైర మ్‌న్ పోలూరి నరసింహారావు, కజ్జం సైదయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పీఎస్సార్ ఆంజనేయులు, మీనాక్షి కంటి ఆసుపత్రిలో అదనపు గదుల నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

**గురజాల, డిసెంబరు 4 ప్రభాతవార్తః**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని పరబ్రహ్మ కాశీవిశ్వనాధస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన గీతా జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మిక చింతనతో మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం పాతపాటేశ్వరి, వాసవీ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భారీగా పాల్గొని సామూహిక గీతాపారాయణం చేశారు. భక్తులకు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రమణారెడ్డి, శకుంతల, శ్రీనివాసరావు, భూలక్ష్మి, లింగమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఐక్యంగానే ఉంది

## భారత్ జోడోయాత్ర రాష్ట్రంలో విజయం సాధిస్తుంది

## కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్‌పైలట్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, భారత్ జోడో యాత్రను మిగతా రాష్ట్రాల్లో కన్నా ఎక్కువగా రాజస్థాన్‌లో విజయవంతం చేసేదిశగా దృష్టి పెడుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సచిన్‌పైలట్ ఆదివారం అన్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటల ప్రభావం భారత్ జోడో యాత్రపై పడుతుందన్న భయాందోళనలను ఆయన తోసిపుచ్చారు. పార్టీ అధిష్ఠానంతో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్‌కు విభేదాలున్నాయంటూ బిజెపి చిలువలు పలువలు చేస్తున్నదని పైలట్ దుయ్యబట్టారు. తమ పార్టీలో కుమ్ములాటల సంగతేమిటో కానీ, బిజెపిలో ముఖ్యమంత్రి పదవి కోసం కనీసం ఓ డజను మంది కాచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిలో అనైక్యత చాలా ఎక్కువని, అందువల్లనే గత నాలుగేళ్ల నుంచి ఆ పార్టీ వారు రాజస్థాన్‌లో సరైన ప్రతిపక్షంగా ఉండలేకపోయారని రాజస్థాన్‌లో భారత్ జోడో యాత్ర ప్రవేశించిన రోజు ఓ ఇంటర్వ్యూలో సచిన్‌పైలట్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. భారత్ జోడోయాత్ర స్థితి రాజస్థాన్‌లో ఎలా ఉండబోతున్నదని, అశోక్‌గెహ్లోట్ ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీపై చేసిన విమర్శల గురించి పైలట్ స్పందిస్తూ.. అటువంటి భయాందోళనలు అవసరమే లేదని మీడియాలో వచ్చిన కథనాలను తోసిపుచ్చారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయంలో పార్టీలో పూర్తిస్థాయిలో ఏకాభిప్రాయం ఉందని ఆయన అన్నారు. అలాగే యాత్ర విజయవంతం కావడానికి తామంతా శ్రమిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీలో వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత లేదని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికే తామంతా కృషి చేస్తున్నామన్నారు. ఆ దిశగా రాహుల్‌గాంధీ యాత్ర పార్టీకి మరింత ప్రోత్సాహాన్ని, ఊతాన్ని ఇస్తుందని, రాష్ట్రంలో వచ్చే 12 నెలల కాలంలో ఎన్నికలు రాబోతున్నాయని రాజస్థాన్ మాజీ డిప్యూటీసిఎం సచిన్‌పైలట్ అన్నారు. గత వారం రోజులుగా జైపూర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి కెసి వేణుగోపాల్‌తో భారత్ జోడోయాత్రతోపాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించామని పైలట్ అన్నారు.

అలాగే అవసరమైన జనసమీకరణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఆ దృష్ట్యా.. రాష్ట్రంలో యాత్ర విజయవంతం విషయంలో ఎటువంటి భయానికి తావు లేదన్నారు.

ప్రజల్లో కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని, అలాగే మీడియాలో కథనాలు వండివారుస్తున్నారని, అంతే కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, మిగతా రాష్ట్రాల్లో కన్నా రాజస్థాన్‌లో యాత్ర మరింత ఎక్కువగా సక్సెస్ అవుతుందని సచిన్‌పైలట్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చరిత్ర సృష్టిస్తుందని, అఖండ విజయం సాధిస్తుందని సచిన్‌పైలట్ ధీమా వ్యక్తం చేశారు.

## భారత్‌లో జి 20 సదస్సు నిర్వహణపై

# నేడు అఖిలపక్ష సమావేశం




## పార్టీల అధ్యక్షులను ఆహ్వానించిన కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 4 :** వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌లో జరిగే జి 20 సదస్సు నిర్వహణపై సోమవారం కేంద్ర ప్రభుత్వం అఃలపక్ష సమావేశం నిర్వహించనున్నది. ప్రధాని మోడీ హాజరయ్యే ఈ సమావేశానికి దాదాపు 40 పార్టీల అధ్యక్షులను పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ కూడా హాజరు కానున్నారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన వ్యూహం, చర్చల విషయంలో అఃలపక్ష నేతల నుంచి కేంద్రం సూచనలు, సలహాలు స్వీకరించనున్నది. భారత్‌కు అధికారికంగా జి 20 అధ్యక్ష బాధ్యతలను ఈ ఏడాది డిసెంబర్ 1న అప్పగించారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి 20 సదస్సు జరగనుంది. ఈలోగా దేశవ్యాప్తంగా ఈ సదస్సు విషయంలో 200 సమావేశాలను నిర్వహించనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తారు. ఢిల్లీలో జరిగే సదస్సుకు జి 20 సభ్య దేశాల అధినేతలు, ప్రతినిధులు రానున్నారు. అఃలపక్ష సదస్సుకు హాజరయ్యేందుకు తాను ఆదివారమే ఢిల్లీ చేరుకుంటున్నానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. తాను బెంగాల్ ముఖ్యమంత్రిగా కాకుండా, తృణమూల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా ఈ సమావేశంలో పాల్గొంటానని మమత తెలిపారు. జి 20 అనేది ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ఉమ్మడి వేదిక. ఇందులో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, ఫ్రాన్స్, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్,రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యుకె, అమెరికా, యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలుగా ఉన్నాయి.

# రెండో దశలో విపక్షాలను తొక్కేస్తూ బిజెపి ప్రచారం

## ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక్కో ఇన్‌ఛార్జి

## నియోజకవర్గానికి 300 వాట్సాప్‌గ్రూపులు



**అహ్మదాబాద్, డిసెంబరు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండోదశకుగాను బిజెపి అన్ని పార్టీలకంటే ప్రచారంలో అగ్రగామిగా నిలిచింది. బూత్‌స్థాయి నేతలను సమన్వయం చేయడంతోపాటు రెండో విడతకోసం సుమారు బూత్‌స్థాయినుంచి 300కుపైగా వాట్సాప్‌గ్రూపులు ఓటర్లను ప్రభావితంచేస్తూ ప్రచారంచేసాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలకంటే బిజెపి ప్రచారంలో కొత్తకొత్త విధానాలతో ముందుకుదూసుకుపోయింది. బూత్‌మేనేజర్లస్థాయినుంచే ప్రచారాన్ని కట్టుదిట్టంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ, ఆప్ లీడర్ ఢిల్లీసీఎం అరవింద్‌కేజ్రీవాల్‌లు తుదివిడతప్రచారంలో అత్యంత బిజీగా గడిపారు. కాంగ్రెస్ మాత్రం తన తక్కువస్థాయి ప్రచారంతోనే ముగించిందని చెప్పాలి. బిజెపికి చెందిన 300 బూత్ వర్కర్లలో ఒకరైన రమేష్‌భాయ్ ఓటర్లకు పార్టీ రిస్ట్‌బ్యాండ్లను పంపిణీచేసారు. ఎన్నికల జాబితాలపై గదద్ద నిఘాను ఉంచుతూ ఎక్కడికక్కడ వ్యూహం అమలుచేసారు. దనిలిందా వాస్తవానికిముస్లింలు అత్యధికంగా నివసించే ప్రాంతం. కాంగ్రెస్‌కు మంచి పట్టున్న ప్రాంతం. అయితే క్షేత్రస్థాయిలో బిజెపిని ఎక్కడా కాంగ్రెస్ కట్టడిచేయలేకపోయింది. ఎన్నికల ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక ఇన్‌ఛార్జిని ప్రకటించారు. పన్నాప్రముఖ్‌గా అక్కడ రమేష్‌భాయ్‌ని పిలుస్తారు. బిజెపి పన్నాకమిటీ ఒక్కొక్క కమిటీలోను 30 మంది ఓటర్లు వారి పరిధిలో కేటాయించారు. నావరకూ నాకు ఆరుగురు ఓటర్లు ఉన్నారని, ప్రతి బూత్‌కు పన్నాప్రముఖ్ ఉంటారని, ఆరు బూత్ వర్కర్లు ప్రతి ఎన్నికల పేజీ కమిటీలో ఉంటారని చెప్పారు. దనిలిందలో 14వేల మంది కార్యకర్తలు ఇదేవిధంగా పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇంటింటికివెళ్లి ప్రచారంచేసి ఓటర్లను పోలింగ్‌రోజు కేంద్రాలకు తరలించడం వీరి బాధ్యత. బిజెపి కేంద్ర కార్యాలయంవద్ద జనసమూహాలతో అత్యంత రద్దీగా కనిపిస్తుంటే కాంగ్రెస్ కార్యాలయం వద్ద అసలు ఎలాంటి రద్దీకూడా కనిపించలేదు. కాంగ్రెస్ బూత్ అధ్యక్షుడు తమ పార్టీ ప్రచార సరళిని సమర్థించారు. మేం కూడా ప్రచారంచేస్తున్నామని, అయితే మాసొంత విధానంలో వెళ్లామన్నారు. అందుకే ప్రధాని కాంగ్రెస్ నిశ్శబ్దప్రచారంచేస్తోందని చెప్పారని అదేచేస్తున్నట్లు బూత్ అధ్యక్షుడు తెలిపారు. సుమారు రెండువేలమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లను కలుసుకుంటున్నారని, అంతే కాకుండా లక్షలాది వర్కర్లను సైన్యం తరహాలో నియమించిందన్న వార్తలను కూడా ఆయన ఖండించారు. ఇక ఆప్ కార్యాలయంలో డజన్లకొద్దీ బూత్ వర్కర్లు కనిపించారు. వీరంతా బిజెపి లేదా కాంగ్రెస్‌లనుంచి వచ్చినవారే. ప్రజలకు ప్రత్యామ్నాయం అవసరమని తాము ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఉచితాలపై వివరణ ఇచ్చామని విద్యుత్ బిల్లులు, వాటర్ బిల్లు, మహిళలఖాతాల్లో నగదుజమ వంటివి చూపించినట్లు తెలిపారు. సోషల్‌మీడియాలోకూడా బిజెపి ప్రత్యర్థులకంటే ముందంజలో ఉంది. 300కిపైగా వాట్సాప్‌గ్రూపులను సృష్టించింది. ప్రతినిజయోజకవర్గంలోను భారీ సంఖ్యలో వాట్సాప్‌గ్రూప్‌లు ఏర్పాటుచేసి విస్తృత ప్రచారంచేసింది. అదే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలు నియోజకవర్గానికి 20చొప్పున ఏర్పాటుచేసాయి. వాట్సాప్‌గ్రూపుల్లో వందలాదిగా బిజెపి బూత్ వర్కర్లు ఓటర్లకు అనునిత్యం తమతమ పార్టీ ప్రణాళికలపై చెపుతూ వచ్చారు. పాకిస్థాన్‌నుంచి యాంటిసిక్కు దాడులు, కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ప్రచారంకొనసాగించారు.

## మహిళామార్చ్‌తో ప్రియాంక ఇక నేరుగా ఎంట్రీ!

## జోడోయాత్ర ముగింపుతోనే మహిళా మార్చ్ షురూ



**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** ఇక కాంగ్రెస్ ప్రత్యక్షరాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రతో మంచి బిజీగా పార్టీ కార్యక్రమాల్లోకొనసాగుతున్న తరుణంలో రాహుల్‌సోదరి ప్రియాంక కూడా పార్టీకోసం ఇక ప్రజల్లోకిరావాలనినిర్ణయించుకున్నారు. వాస్తవానికి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలసమయంనుంచీ పార్టీకోసం క్రియాశీలకంగా మారిన ప్రియాంక ఇపుడు 2024 ఎన్నికలే లక్ష్యంగా కొత్తనిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లోను పాదయాత్రకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ముహూర్తం నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కన్యాకుమారిలోప్రారంభించి కాశ్మీర్‌వరకూ వెళుతున్న యాత్ర ఏడు రాష్ట్రాల్లో పూర్తిచేసారు. మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగుతోంది. రాహుల్ యాత్రకు అన్ని రాష్ట్రాలనుంచి మంచి స్పందన ఉంది. రాహుల్ యాత్రలో పార్టీ కీలకనేతలు కూడా పాల్గొంటున్నారు. ఇప్పటికే సోనియా గాంధీతోపాటు ప్రియాంకసైతం తన సోదరుడి యాత్రలోపాల్గొని సంఘీభావంప్రకటించారు. ఇక ఇప్పుడు తన సోదరుడి పాదయాత్రముగుస్తూనే తాను కూడా యాత్రచేయాలనినిర్ణయించారు. వచ్చే ఏడాది రెండునెలలపాటు పార్టీపరంగాప్రియాంక మహిళామార్చ్‌ను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. జనవరి 26 నుంచి మార్చి 26వరకూ పాదయాత్ర కొనసాగుతుందని అన్ని రాష్ట్రాలరాజధానుల్లోను ఇదిజరుగుతుందని ఆయన వివరించారు. కాగా రాహుల్ భారత్‌జోడో యాత్ర ముగింపురోజునే ప్రియాంక మహిళామార్చ్ ప్రారంభం కానుంది. ఈనెల 7వ తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలకు రాహుల్ గైర్హాజరుకానున్నారు. పార్టీ అధ్యక్షపదవిసైతం కాదనుకున్న రాహుల్‌ప్రస్తుతం ఈ జోడోయాత్రపైనే ఫోకస్‌పెట్టారు. ప్రియాంక ఈ యాత్ర తర్వాత తెలంగాణప్రాంత పార్టీ వ్యవహారాలపై ఫోకస్‌పెడతారని సమాచారం.

## 65 కోట్లకు చేరువగా కరోనా బాధితులు

## 66.46 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతుండటమే ఇందుకు కారణం. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 64.98 కోట్లమందికిపైగా కరోనా బారినపడితే వారిలో 66.46 లక్షలమందిచనిపోయారు. మరో 37,081 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.61 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.92 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమంది చనిపోయారు. మరో 7689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.65 లక్షలమందిచనిపోయారు. మరో 8724 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 14.99 లక్షలమందిచనిపోయారు. మరో 9516 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.30 లక్షలమందితో వైరస్ చెలగాటం ఆడుతోంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.53 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,90,728 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,121 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,35,292 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 22,359 మంది చనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,10,793 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి.

## ఒకే వ్యక్తిని పెళ్లాడిన కవలలు!

## మహారాష్ట్రలో విచిత్ర వివాహంపై ఆశ్చర్యం

**సోలాపూర్(మహారాష్ట్ర), డిసెంబరు 4:** మహారాష్ట్రకు చెందిన ఇద్దరు ఐటి నిపుణులు అందులోనూ కవలలుగా పుట్టిన ఇద్దరు యువతులు ఒకే వ్యక్తిని వివాహం చేసుకోవడం ఆప్రాంతంలో ఆశ్చర్యానికి గురిచేసింది. శుక్రవారం మల్‌షిరాస్ తహసీల్‌లోజరిగిన ఈ వివాహానికి సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఐపిసి సెక్షన్ 494 కింద పోలీసులు కూడా వారిపై కేసులునమోదుచేసారు. అక్లుజ్‌పోలీస్‌స్టేషన్‌కు అందిన ఫిర్యాదుమేరకు వీరిపై కేసులునమోదయ్యాయి. జీవితకాలంలో భర్త లేదా భార్య బతికుండగానే మళ్లీపెళ్లి సెక్షన్‌ను వీరికి వర్తింపచేసారు. ఫిర్యాదుప్రకారం 36 ఏళ్ల వ్యక్తి కవలసోదరీలను పెళ్లిచేసుకున్నట్లు ఉంది. వీరిద్దరూ కూడా ఐటి రంగంలో పనిచేస్తున్నవారు కావడం విశేషం. పెళ్లికుమార్తెలకుటుంబాలు, పెళ్లికుమారుడి కుటుంబం కూడా ఈ విచిత్ర వివాహానికి అంగీకరించారు. ఈ బాలికలు వారి తల్లితోకలిసి ఉంటున్నారు. వారి తండ్రి కొన్నిరోజులక్రితమే కన్నుమూసినట్లు కూడా తేలింది. తన తల్లికి భారం కాకూడదని భావించారో ఏమోకానీ ఇద్దరూ కూడా ఒక్కరినే పెళ్లిచేసుకోవాలనినిర్ణయించుకని 36 యేళ్లున్న వారు ఒకేవ్యక్తిని పెళ్లాడారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,392

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,392 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,235 మంది కోలుకోగా 4529 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,628కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,937కి చేరగా,79,87,202 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,571కి చేరింది.అందులో 67,53,453 మంది కోలుకున్నారు.71,500మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,362కి చేరింది.అందులో 40,29,425మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,186కి చేరింది.అందులో 35,55,994 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# గ్యాంగ్‌స్టర్ హత్యకేసులో ఐదుగురు నిందితులు పట్టివేత

**సికార్,(రాజస్థాన్),డిసెంబరు 4:** గ్యాంగ్‌స్టర్ రాజుథేట్ హత్యకు సంబంధించిన కేసులో పోలీసులు 24 గంటల్లోనే ఐదుగురుసభ్యులను అరెస్టుచేసారు. రాజుతోపాటు మరో వ్యక్తి ఈ ప్రత్యర్థి గ్యాంగ్‌జరిపిన కాల్పుల్లో చనిపోయిన సంగతి తెలిసిందే. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో వారు కాల్పులుజరిపారు. ఎదురుకాల్పులు జరపగడంతో వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. థెట్ అప్పటికే ఒక వాంటెడ్ గ్యాంగ్‌స్టర్. చనిపోయినవారిలో తన కుమార్తెను కలిసేందుకు వెళుతున్న తారాచంద్ కద్వాసారాకూడా కాల్పులకు చనిపోయాడు. కాల్పుల్లోబుల్లెట్లు ఆతనికి కూడా తగలడంతో ఆయన కూడా చనిపోయాడు. నిందితులు రాజుథేట్‌వైపు కాల్పులుజరుఇపారు. ఆతడితోపాటు రాజు సన్నిహితుడేమోనని భావించి అమాయక పౌరునిపైనా కాల్పులకు తెగబడ్డారు. కద్వాసారా కారు తాళాలు లాక్కుని అక్కడినుంచి పారిపోయారు. థేట్ గ్యాంగ్‌స్టర్‌గా ఇపుడు 30 క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నాడు. మరోక్రిమినల్ ఆనంద్‌పాల్‌సింగ్‌తో ఎప్పుడూ శతృత్వం నడుస్తోంది. సింగ్‌పోలీస్ కాల్పుల్లో2017 జూన్‌లో చనిపోయాడు. ప్రస్తుతం రాజు బెయిల్‌పై విడుదలయి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. రాజకీయాల్లోకి రావాలని చూస్తున్న తరుణంలోనే ఆతన్ని మాటువేసి కాల్పులుజరిపి హతమార్చారు. డిజిపి ఉమేష్‌మిశ్రా మాట్లాడుతూ పోలీసులు సికార్ నివాసితులు మనిష్‌జాట్, విక్రమ్ గుర్జార్, హర్యానాకుచెందిన సతీష్‌కుమార్; జతిన్ మేఘ్‌వాల్,నివీన్ మేఘ్‌వాల్‌లను అరెస్టుచేసినట్లు తెలిపారు.ఆయుధాలతోపాటే ఐదుగురు నిందితులను ఈకేసుకు సంబంధించి అరెస్టుచేసినట్లు సిఎం గెహ్లోత్‌కూడా తెలిపారు. నిందితులకు సత్వరమే కఠినశిక్షలుపడేవిధంగా విచారణ వేగవంతంచేయాలనికోరారు. తేట్ చనిపోయిన వెంటనే మరో వ్యక్తి రోహిత్ గోదారా అనేవ్యక్తి తనకుతాను లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుడిగా పేర్కొంటూ ఈ హత్యకు తామే బాధ్యులమని చెప్పాడు. ఆనంద్‌పాల్‌సింగ్, బల్బీర్ బనుడా హత్యలకు ప్రతీకారంగానే ఈ హత్యలుచేసినట్లు తెలిపారు. ఆనంద్‌పాల్‌సింగ్ గ్యాంగ్ సభ్యుడయిన బానుడాను బికనీరుజైలులోనే 2014 జులైలో హతమార్చారు. ఈ హత్యవెనుక రాజు హస్తం ఉందని అందరూ భావించారు. ఆ తర్వాత గోదారా మరో ఫేస్‌బుక్‌పోస్టును వదుదలచేసారు. తమకు రాజుథేట్‌తోనే ప్రతీకారమని, అమాయక పౌరుడు కద్వాసారా చనిపోవడం దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి క్షమాపణలు చెప్పాడు.నాగౌర్‌ప్రాంతానికి చెందిన రైతు కావడంతో ఆయన కులస్తులు, రైతు కులానికి మొత్తం క్షమాపణలుచెప్పాడు. కద్వాసారా కుటుంబాన్ని ప్రతి అంశంలోను అండగా ఉంటానని ప్రకటించారు. సిసిటివి ఫుటేజిలో కనిపిస్తున్న దానిప్రనకారంచూస్తే ఐదుగురు మనుషులు రాజుతో కలిసి ఆయన ఇంటివద్దగేటుబయట నిలుచున్నారు. ఒక ట్రాక్టర్ ట్రాలీతోసహా ఇంటిముందుకు వచ్చిన ఆగగానే హంతకులు రాజుకు గురిపెట్టి కాల్పులుజరిపారు. ట్రాక్టర్‌డ్రైవర్‌కూడా ఈ హత్యలోపాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరో విడియోక్లిప్‌లో నిందితులు హత్యానంతరం వెళ్లిపోతున్నట్లు కనిపించింది.



# నిరసనలతో దిగివచ్చిన ఇరాన్ పెద్దలు

## నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేసిన ఇరాన్

## వెల్లడించిన అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మొంతజేరి

**టెహ్రాన్, డిసెంబరు 4:** రెండు నెలలకు పైగా కొనసాగుతున్న హిజాబ్ ఆందోళనల క్రమంలో ఇరాన్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అమీని మృతికి కారణమైందని ఆరోపణలు ఉన్న నైతిక పోలీసు విభాగాన్ని రద్దు చేసింది. నైతిక పోలీసు విభాగానికి న్యాయవ్యవస్థతో సంబంధం లేదు. దాన్ని రద్దు చేశాం అని దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మొంతజేరి ప్రకటించినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. హిజాబ్ చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఉందా? అనే అంశంపై పార్లమెంటు, న్యాయవ్యవస్థలు కలిసి సమాలోచనలు జరుపుతున్నాయంటూ అటార్నీ జనరల్ వెల్లడించిన మరుసటి రోజే ఈ ప్రకటన వచ్చింది. ఈ యేడాది సెప్టెంబరులో అమీని అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంపై అక్కడి నైతిక విభాగం పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అమీని మృతిపై సెప్టెంబరు 17న నిరసనలు మొదలయ్యాయి. క్రమంగా ఉధృతంగా మారి రాజధాని టెహ్రాన్‌తో సహా దేశవ్యాప్తంగా అనేక చోట్లకు వ్యాపించాయి. రెండు నెలలకు పైగా ఇప్పటికీ ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మరోవైపు స్థానిక భద్రతా బలగాలు ఈ నిరసనలను కర్కశంగా అణచివేస్తోన్నయన్న విమర్శలు వస్తున్నాయి. ఇరాన్‌లో షరియా చట్టం ప్రకారం ఏడేళ్లు దాటిన బాలికలు, మహిళలు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలి. తమ జట్టును పూర్తిగా కప్పి ఉంచేలా హిజాబ్ ధరించాలి. హిజాబ్ చట్టాన్ని ఉల్లంఘించే మహిళలను అరెస్టు చేసేందుకు కూడా వీలు కల్పించారు. ఆ చట్టం అమలును పర్యవేక్షించేందుకు 2005లో నైతిక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీసు విభాగం.

## పివోకెపై భారత్ కలలు కంటోంది.. పాక్ ఆర్మీ చీఫ్



**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న భారత్ కల ఎప్పటికీ కలగానే మిగిలిపోతుందని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసీం మునీర్ పేర్కొన్నారు. ఇటీవలే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన మునీర్ పివొకెలో పర్యటించారు. ఈ సందర్భంగా లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర పరిస్థితులను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాక్ భూభాగంలో ఒక్క ఇంచు జాగాను కూడా వదులుకోబోమని స్పష్టం చేశారు. మాతృభూమిని కాపాడుకోవడానికి పాక్ సైనికులు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటారని వివరించారు. శతృవుకు ధీటుగా జవాబు చెబుతారని మునీర్ పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ వ్యవహారంపై భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల మీడియాతో మాట్లాడారు. పివొకెను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలిస్తే వెంటనే అమలు చేయడానికి భారత సైన్యం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ స్పందించారు. తమ దేశ భూభాగాన్ని కాపాడుకోవడం పాక్ సైనికులకు తెలుసని చెప్పారు.




## ఉత్తరాఖండ్: అంకిత హత్యకేసులో నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్షలు

**డెహ్రాడూన్, డిసెంబరు 4:** ఉత్తరాఖండ్‌లో రిసార్టు రిసెప్షనిస్టు అంకితా భండారి హత్యకేసు ఆరాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రధాన నిందితుడు రిసార్టు యజమాని పులకిత్‌ఆర్య భారతీయ జనతాపార్టీ నాయకుడు వినోద్ ఆర్యకుమారుడు కావడంతో రాజకీయ దుమారం కూడా రేగింది. ఈకేసులో పులకిత్‌సహా ముగ్గురునిందితులకు నార్కోపరీక్షలను చేస్తున్నారు. ఈ కేసులో పులకిత్ ఆర్యతోపాటు ఆతని స్నేహితులు సౌరభ్ భాస్కర్, అంకిత్ గుప్తాను పోలీసులు అరెస్టుచేసారు. ప్రధాన అభియోగాలు ఎదుర్కొంటున్న ఈముగ్గురికీ నార్కో అనాలిసిస్ పరీక్షలునిర్వహించాలని దర్యాప్తు బృందం కోర్టులో దరఖాస్తుచేసింది. కోర్టునుంచి అనుమతి వచ్చిన వెంటనే వీరికి పరీక్షలునిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. నార్కో పరీక్షల అనంతరమే దర్యాప్తు బృందం కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేయనుంది. సాక్ష్యాధారాలను పటిష్ఠంచేసేందుకు నిందితులను కఠినంగా శిక్షించేందుకు నార్కోపరీక్షలుచేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిషికేష్ సమీపంలోని పులకిత్ ఆర్య నడుపుతున్న రిసార్టులో రిసెప్షనిస్టుగాపనిచేస్తున్న 19 ఏళ్ల అంకిత భండారి సెప్టెంబరు 18న అదృశ్యం అయింది. వ్యభిచారం చేయడానికి నిరాకరించడంతో అంకితాను హత్యచేసి తొలుత ఆమె తప్పిపోయిందంటూ పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేసారు. సెప్టెంబరు 24న అంకిత మృతదేహం లభించింది. ఈకేసులో పులకిత్‌పేరు రావడంతో ఆతని తండ్రి వినోద్ ఆర్యను బిజెపినుంచి బహిష్కరించారు. ఆ రిసార్టునుకూడా అధికారులు అక్రమకట్టంగా ప్రకటించి కూల్చివేసారు.

## దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నా విదేశీ టీకాల అనుమతికి జిన్‌పింగ్ నో



**బీజింగ్, డిసెంబరు4:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొండిపట్టుదల ఆ దేశ ప్రజల ప్రాణాలమీదకి తెస్తోంది. దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ఎత్తివేయాలంటూ దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తు తున్నాయి. అధ్యక్ష పదవి నుంచి జిన్‌పింగ్ తప్పుకోవాలంటూ ప్రజలు గొంతెత్తుతున్నారు. ప్రజలు ఇలా రోడ్డెక్కడం కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వానికే కాక, జిన్‌పింగ్‌కు వ్యక్తిగతంగానూ ప్రభావం చూపే అవకాశం ఉంది. దేశంలో పరిస్థితి ఇలా ఉంటే కరోనాపై సమర్థంగా పనిచేసే పాశ్చాత్య టీకాలను అంగీకరించే విషయంలో జిన్‌పింగ్ మొండిగా వ్యవహరిస్తున్నారని నేషనల్ ఇంటెలిజెన్స్ అమెరికా డైరెక్టర్ అవ్రిల్ హైన్స్ అన్నారు. దేశంలో కరోనా కేసులు ఆల్‌టైం హైకి చేరుకుంటున్నాయి. జీరో కొవిడ్ విధానాన్ని అనుసరిస్తున్న చైనాలో ఇది ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమైంది. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ప్రజల్లో అశాంతిని రేకెత్తించాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో లాక్‌డౌన్, పరీక్షల నిబంధనలను సడలించారు.

# రవాణా శాఖ ఉద్యోగుల సంఘ నూతన అధ్యక్ష,కార్యదర్శిగా రఘుబాబు,ఉమామహేశ్వరి

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘ ఎన్నికల్లో ఐ.రఘుబాబు, వి.ఉమామహేశ్వరి ప్యానల్ సభ్యులు విజయం సాధించారని ఎన్నికల అధ్యాఇకారి ఏపీ ఎన్జీవోస్ పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక బందరు రోడ్ లోని రవాణా శాఖ ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం రవాణా శాఖ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికలలో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ఏ.విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్,ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర సంఘ కార్యదర్శి ఏ.రంజిత్‌కుమార్ నాయుడు వ్యవహరించారు. ఎన్నికల అధికారి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘానికి ఎన్నికలను నిర్వహించడం 13 పోస్టులకు గాను 13 ధరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందని, ఏ పోస్టుకు పోటీ రాకపోవడంతో అన్ని సింగిల్ నామినేషన్లుగా ధృవీకరిస్తూ ఐ.రఘుబాబు,వి.ఉమామహేశ్వరి ప్యానెల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. కోశాధికారిగా ఎం.ఆనంద్‌కుమార్, సహాధ్యక్షులుగా డి.శ్రీనివాస్,కార్య నిర్వహణ



రవాణా శాఖ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

కార్యదర్శిగా కె.జయప్రకాష్ ఉపాధ్యక్షులుగా యూ. బీనాకుమారి, పి.అనూరాధ, వి.రాకేష్ మధుకర్‌బాబు, ఎంఆర్ఎం రాజు,సంయుక్త కార్యదర్శిలుగా సయ్యద్ కరీముల్లా,బి.అనూరాధ, ఏ.బాలరాజు, ఇ.రమాదేవి ఎన్నికయ్యారన్నారు. నూతన అధ్యక్షులు రఘుబాబు మాట్లాడుతూ ఉద్యోగులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటతికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని,క్లిష్టమైన సమస్యలను ఏపీ జెఏసీ దృష్టికి తీసుకెళ్ళి తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ రవాణా శాఖ ఉద్యోగుల రాష్ట్ర సంఘ చరిత్రలో ఒక మహిళను రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని, ఇందుకు కృషి చేసిన వారందరికీ,సహకరించిన ఉద్యోగులకు రుణపడి ఉంటానన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు జె.రాజారావు, ఎం.చిట్టిబాబు, డి.మణికుమార్,నాలుగు జోనల్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్, కిరణ్, యం. రాజుబాబు, కెవివి నాగమురళి,ఎం.శ్రీనివాసరావు, రాజీవ్, పి.లక్ష్మకర్‌రెడ్డి, కె.ఇనయతుల్లా, ఎల్‌వి ఆర్ కిషోర్, సిహెచ్ ప్రైడిరాజు, రాష్ట్ర సంఘ నాయకులు, జోనల్ నాయకులు,ఉద్యోగులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# తెలుగువారి ఆరాధ్య గాయకుడు ఘంటసాల

## సినీ నటుడు, రచయిత ఎల్.బి.శ్రీరామ్

**అమలాపురం,డిశంబర్ 04, ప్రభాతవార్త:** తెలుగువారి మధుర గాయకులు,మహనీయులు ఘంటసాల వెంకటేశ్వరరావు నేటితరం వర్ధమాన గాయకులకు ఆదర్శనీయుడని ప్రముఖ సినీ నటులు,రచయిత ఎల్.బి.శ్రీరామ్ అన్నారు. ఘంటసాల శత జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఘంటసాల విగ్రహాన్ని ఎల్.డి.శ్రీరామ్ ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆ మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా బావిస్తున్నానన్నారు. తెలుగువారి ఇంట గాన గంధర్వుని పాట విననిరోజు ఉండదన్నారు. జానపద, చారిత్రాత్మక, పౌరాణిక, సాంఘిక చిత్రాలలో ఎన్నో గేయాల్ని ఆలపించిన ఘంటసాల వెంకటేశ్వరరావు మధుర గాయకుడిగా ఖ్యాతినార్జించారన్నారు. అంతకు ముందు ఘంటసాల విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి,ప్రముఖ వ్యాపారవేత్త నందెపు వెంకట్రావు,విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు, బి.వి.సి.విద్యా సంస్థల అధినేత బోణం కనకయ్య,పళ్ళ త్రినాధ్,పెనుమాల చిట్టిబాబు,పోలిశెట్టి అనంతలక్ష్మి,విగ్రహశిల్పి వడయార్, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.



అమలాపురంలో ఘంటసాల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎల్.బి.శ్రీరామ్,ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావులు

# చంద్రబాబు బిసిలను మోసం చేశాడు

## ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం** తెలుగుదేశం హయాంలో చంద్రబాబు బీసీలను మోసం చేశాడని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు బీసీల తోకలు కత్తిరిస్తానంటూ అపహాస్యం చేసి, ఇప్పుడు బీసీల ఓట్ల కోసం రోడ్ల మీద తిరుగుతున్నాడని అన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీని నమ్మే పరిస్థితి లేదని, చంద్రబాబు కోసం బలహీనవర్గాల వారు మరోసారి బలిపశువులు కాలేరని అన్నారు. చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో కేవలం ఇద్దరు బీసీలనే రాజ్యసభకు పంపారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ళలో ఐదుగురు బీసీలను రాజ్యసభ సభ్యులుగా చేశారని వివరించారు. పలు అంశాలపై విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా ఆదివారం స్పందించారు. రాష్ట్ర ప్రజలకు ఎవరిని నమ్మాలో, ఎందుకు నమ్మాలో, ఏ పార్టీకి ఓటు వేయాలో బాగా తెలుసన్నారు. టీడీపీ అనుకూల మీడియాలో రాతలు బాగానే వుంటాయన్నారు.

# ఉపాధికోసం వెళ్లి ఉసురు తీసుకుంది

## పని ఒత్తిళ్లు తట్టుకోలేక మస్కట్‌లో ఆత్మహత్య

## సహకరించని ఏజంట్లు, ఏమీ చేయలేని కుటుంబసభ్యులు

**రాజోలు, డిశంబర్ 04, ప్రభాతవార్త:** ఉపాధికోసం గల్ఫ్ దేశం వెళ్ళిన ఓ నిరుపేద మహిళ అక్కడ పని వత్తిళ్ళు తట్టుకోలేక,ఇంటికి వచ్చే అవకాశంలేక ఆత్మహత్య చేసుకుంది.దీనికి సంబందించిన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోటి గ్రామానికి చెందిన కోజా వెంకటలక్ష్మి( 35) ఆరు నెలల క్రితం జీవనోపాధి కోసం మస్కట్ దేశం వెళ్లిందని తెలిపారు.అక్కడ ఒక షేక్ ఇంట్లో పనికి కుదిరిన ఆమె షేక్ ఇంట్లో జనాభా ఎక్కువ కావడంతో పని చేయలేక పోతున్నానని, ఆరోగ్యం సహకరించడంలేదని, తనను ఇంటికి ( ఇండియా)తీసుకెళ్లిపోవాలని భర్త నాగరాజుకు అక్కడ పరిస్థితిని వీడియోలో చూపిస్తూ కాల్ చేసిందన్నారు.తన భార్యను గల్ఫ్ దేశం పంపించిన ఏజంట్లు జిలానీ, రవిలను కలిసిన నాగరాజు తన భార్యను స్వదేశం తీసుకురావాలని ప్రాధేయపడ్డాడన్నారు. ఆమెను ఇక్కడకు తీసుకు రావాలంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందన్నారని తెలిపారు. నిరుపేదలమైన మేము అంత ఇవ్వలేమని,కొద్దిగా సర్దుతామని విన్నవించిన ఏజంట్లు పట్టించుకోలేదన్నారు.దీంతో దిక్కుతోచని వెంకటలక్ష్మి (మృతురాలు) ఉరి వేసుకుని మొబైల్ లైవ్‌లో కుటుంబ సభ్యులకు చూపిస్తూ గత నెల 28న ఆత్మహత్య చేసుకుందన్నారు. తన మృతికి ఏజంట్లు జిలానీ, రవిలే కారణమని వీడియోకాల్ ద్వారా తెలిపిందన్నారు. వెంకటలక్ష్మి మృత దేహాన్ని స్వగ్రామం శివకోటి తీసుకు రావడంతో విషాధఛాయలు అలుముకున్నాయి. రాజోలు పోలీసులు కేసు నమోదు ధర్యాప్తు చేపట్టారు.



ఆత్మహత్య చేసుకున్న వెంకటలక్ష్మి ( ఫైల్‌ఫోటో)

# పొరుగుసేవ ఉద్యోగుల తొలగింపు మెమోను ప్రభుత్వం ఉపసంహరించాలి

## జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవిరావు

**సచివాలయం. డిసెంబర్ 4. ప్రబాతవార్త:** డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో పది సంవత్సరాల లోపు పనిచేసే పొరుగుసేవ ఉద్యోగులను విధుల నుండి తొలగించాలని ఇచ్చిన మెమోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవీరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానోజీరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో ఏదైనా ప్రత్యేక కారణాలు ఉంటే, అందులో పనిచేసే పొరుగు సేవ ఉద్యోగులను మరొక శాఖలో సర్దుబాటు చేయాలే కాని ఇలా తొలగించాలని మెమో ఇవ్వడం భావ్యం కాదన్నారు. ఔట్సోరింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వస్తున్న ప్రచారంతో రాష్ట్రంలో పని చేస్తున్న లక్షలాది మంది పొరుగుసేవ ఉద్యోగులు ఆందోళన చెందుతునా న్నరనా న్నరు. దీంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై ప్రభుత్వ ఉన్నతాధికారులను ఏపీ జేఏసీ అమరావతి పక్షాన పొరుగుసేవల ఉద్యోగుల తొలగింపుపై ఇచ్చిన ప్రభుత్వ మెమో గురించి కోరాగా, ఆ మెమో కేవలం డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో పది సంవత్సరాల లోపు పనిచేసే పొరుగుసేవ ఉద్యోగులకు మాత్రమే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇచ్చినట్లు తెలిపారన్నారు. మిగిలిన ఏ శాఖలో పనిచేసే పొరుగుసేవ ఉద్యోగులకు, ప్రసుత్తం డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లోని పొరుగుసేవ ఉద్యోగులకు ఇచ్చిన ఆ మెమోకు ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వానికి పొరుగుసేవ ఉద్యోగులను ఎవరినీ తొలగించే ఆలోచన లేదని తెలిపినట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు.

కనుక ప్రభుత్వంలో అనేక శాఖలలో పనిచేసే పొరుగుసేవ ఉద్యోగులు ఎవరూ ఈ మెమో గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ జేఏసీ అమరావతి

చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవీరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానోజీరావులు ప్రకటనలో తెలిపారు.

## లింగారాయుడుగూడెంలో హై టెన్షన్

# 15 గంటల పాటు అంబులెన్స్‌లోనే యువకుడి మృతదేహం

# - న్యాయం కోసం గ్రామస్తుల నిరసన

**తాడేపల్లిగూడెం,డిసెంబర్04,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం లింగారాయుడుగూడెం గ్రామంలో ఆదివారం రోజంతా హై టెన్షన్ నెలకొంది. ఒకవైపు అంబులెన్స్‌లో మృతదేహం..మరోవైపు పోలీసులు మోహరింపు....ఇంకోవైపు రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు....మరోవైపు పెద్దలు రాజీ చర్చలు....ఇలా రోజంతా హై టెన్షన్ కొనసాగింది. మృత దేహాన్ని సుమారు 15 గంటల సేపు అంబులెన్స్ లోనే ఉంచేసారు. గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి న్యాయం కోసం డిమాండ్ చేశారు. మృతుడు...నిందితులు... ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు రంగంలోకి దిగారు. గంటల తరబడి చర్చలు జరిపారు. చివరకు రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి మృత దేహాన్ని అంబులెన్స్ లో నుంచి కిందకు దించారు. అక్కడా గ్రామంలోని యువకులు, మహిళలు అంగీకరించకుండా అడ్డం తిరిగారు. దీంతో మరి కొంతసేపు ఉత్కంఠ ఏర్పడింది. చివరకు మృత దేహాన్ని దించి అంత్యక్రియలు నిర్వహించడంతో పరిస్థితి సర్దుమణిగింది. గత మూడు రోజులుగా లింగారాయుడుగూడెం గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ పరిస్థితికి గల కారణాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వీరమళ్ళ ఆదికృష్ణ (21) అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన వైకాపా ఎమ్పీటీసీ వీరమళ్ళ వెంకయ్య, అతని మరో ముగ్గురు సోదరులు కలిసి విచక్షణా రహితంగా కొట్టినట్లు అభియోగం. ఈ దెబ్బలకు ఆ యువకుడి శరీరం లోని కిడ్నీలు, లివర్ వంటి కీలక అవయవాలు దెబ్బ తిన్నాయంటే వారెంత దారుణంగా కొట్టారో అర్థమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరిగి సుమారు నెల రోజులవుతోంది. అప్పట్నుంచి ఆ యువకుడు మృత్యువుతో పోరాడి నాలుగు రోజులు క్రితం అంటే డిసెంబర్ 1వ తేదీ గురువారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. అక్కడ పోస్టుమార్టం నిర్వహించి శనివారం రాత్రి ఆదికృష్ణ మృత దేహాన్ని అంబులెన్స్‌లో లింగరాయుడుగూడెం గ్రామానికి తీసుకువచ్చారు. అయితే మృత దేహాన్ని అంబులెన్స్ నుంచి దించకుండా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తీవ్రంగా కొట్టి యువకుడి మృతికి కారకులైన వైకాపా ఎమ్పీటీసీ సహా నలుగురిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. యువకుడు మృతి చెందిన నాటి నుంచి గ్రామస్తులు గ్రామం సెంటర్‌లో టెంట్ వేసి నడిరోడ్డుపై బైఠాయించి నిరసన కొనసాగించారు. శనివారం రాత్రి మృతదేహం వచ్చినప్పటి నుంచి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. కనీసం మృత దేహాన్ని అంబులెన్స్ నుంచి కిందకు కూడా దించడానికి అంగీకరించకుండా అడ్డుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. గ్రామంలో కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారీగా పోలీసులు మోహరించారు. మృతదేహం రావడం, దిగకుండా అడ్డుకోవడంతో పరిస్థితి మరింత జఠిలమయింది. మృతుడు, అతని మృతికి కారణమైనట్లు అభియోగం ఎదుర్కొంటున్న వారు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు కొందరు తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చారు. గ్రామంలో పెద్దలతో చర్చలు జరిపారు.



అంబులెన్స్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

గంటల తరబడి చర్చల అనంతరం రూ.5 లక్షలు ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ యువకుడి మృత దేహాన్ని అంబులెన్స్‌లో నుంచి కిందకు దింపడానికి గ్రామానికి చెందిన మహిళలు, యువకులు అంగీకరించకపోవడంతో వారిని ఒప్పించడానికి చాలా సమయం పట్టింది. చివరకు రూ.5 లక్షలు అనేది కేవలం బాధితుడి కుటుంబానికి తక్షణ సాయంగా ఇస్తున్నది మాత్రమేనని, కేసు మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీంతో ఎట్టకేలకు మృత దేహాన్ని అంబులెన్స్ లో నుంచి దింపి అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు సర్దుమణిగాయి. అయితే యువకుడు చనిపోయేంతగా కొట్టడానికి గల కారణం ఏమిటనే దానిపై మాత్రం విభిన్న కథనాలు వినిపిస్తున్నాయి. యువకుడి మృతికి కారణమైన నిందితులు పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. గ్రామస్తులు ఆగ్రహంగా ఉండడంతో రక్షణ గా భావించి వారు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కారణం ఏదైనా ఒక నిండుప్రాణం బలైపోగా తెరవెనుక రాజకీయ శక్తులు, తెరముందు సామాజికవర్గం రంగంలోకి దిగడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులకు రూ.405 కోట్లతో టెండర్లు

## జిఎం పరిశీలనకు ముందే దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

## రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేస్తేనే పనులు చకచకా

**రాజంపేట అర్బన్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దక్షిణమధ్య రైల్వే (ఎస్‌సిఆర్) చేపడుతున్న నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణంపై కేంద్ర రైల్వేబోర్డు దృష్టిసారించింది. కరోనా తర్వాత ఈ నూతన రైలుమార్గం పనులకు కేటాయింపులు ముమ్మరం చేసింది. దక్షిణ మధ్య రైల్వే నిధులు మంజూరు చేయడమే కాకుండా తాజాగా టెండర్లు పిలిచి ఈ రైలు మార్గంలో ప్రధాన బ్యాలెన్స్ పనులకు 405 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ గత నెల 29, 30న రాష్ట్ర పర్యటనకు రాకమునుపే టెండర్లు పిలిచింది. ఈ రైలు మార్గంపై ఎస్‌సిఆర్ రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోయినా పనులు చేపట్టేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పనులు త్వరగా పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, సకాలంలో నిధులు విడుదల చేయాలని డిఆర్ఎం ఎం.రామక్రిష్ణ శనివారం ఈ రైలు మార్గాన్ని పరిశీలించిన సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా మొదటి దశలో చేపట్టిన పిడుగురాళ్ల - శావల్యాపురం మధ్య పనులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూమిని మాత్రమే కేటాయించిందని, 50 శాతం నిధుల్లో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విస్పష్టంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ రైలు మార్గంపై వ్యవహరిస్తోన్న వైఖరి స్పష్టమవుతోంది. నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గం పనులను నాలుగు దశలుగా ఎస్‌సిఆర్ నిర్ణయించింది. మొత్త ం 308 కిలోమీటర్ల ఈ రైలుమార్గం నిర్మాణ వ్యయం 2298 కోట్ల రూపాయలు కాగా ఇప్పటివరకు సుమారు 50 శాతం నిధులు కూడ వ్యయం చేయలేదు. 2011-12లో ఈ రైలు మార్గానికి కేంద్ర రైల్వేబోర్డు ఆమోదం తెలిపింది. అయితే పనులు ప్రారంభానికి ఐదేళ్లు పట్టింది. 2016 డిసెంబరు 30న రైలు మార్గానికి శంఖుస్థాపన చేశారు. 2017లో పనులు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో పిడుగురాళ్ల - శావల్యాపురం వరకు 45.50 కిలోమీటర్లు చేపట్టారు. 2020 మార్చిలో ట్రయల్‌రన్ చేశారు. ప్రస్తుతం గూడ్సు రైళ్ల రాకపోకలు మాత్రమే ఎస్‌సిఆర్ అనుమతించింది. రెండోదశ గుండ్లకమ్మ - దర్శి - వెంకటగిరి, ఆల్వూరిపాడు మధ్య 41.95 కిలోమీటర్లు, 3వ దశ ఆల్వూరిపాడు - వెంకటాపురం మధ్య 95.55 కిలోమీటర్లు, 4వదశ కనిగిరి - ఓబులాయపల్లె - వెంకటాపురం మధ్య 126.16 కిలోమీటర్లు రైలుమార్గం నిర్మించాల్సి ఉంది. ఈ రైలుమార్గంలో ప్రధానమైంది పెన్నానదిపై ఆత్మకూరు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తారు. 37 కొత్త రైల్వేస్టేషన్లు నిర్మిస్తారు. 84 పెద్ద వంతెనలు, 28ఆర్ఒబిలు, 144 ఆర్‌యుబిలు నిర్మించాల్సి ఉంది. తాజాగా ఎస్‌సిఆర్ పిలిచిన టెండర్లను పరిశీలిస్తే రెండోదశ రైలు మార్గంలో పనులన్నట్లు తెలుస్తోంది. గుండ్లకమ్మ - కనిగిరి స్టేషన్ల మధ్య 104.46 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే గుండ్లకమ్మ - దర్శి స్టేషన్ల మధ్య 140.78 కోట్లతో పనులకు టెండర్లు పిలిచారు. అదేవిధంగా దర్శి - కనిగిరి స్టేషన్ల మధ్య మరో 160.65 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. ట్రాక్ మధ్య కంకర తరలింపు ఇతర పనులకు మరో 25.66 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ పనులన్ని 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. అంటే 2024 చివరి నాటికి గాను ఈ పనులు పూర్తయ్యే అవకాశం లేదు. ఇలాగైతే నడికుడి - శ్రీ కాళహస్తి రైలుమార ్గం పనులు మరో ఐదేళ్లకు కాని పూర్తయ్యే అవకాశం లేదు. ఎంతో ప్రధానమైన ఈ రైలుమార్గం పూర్తయితే రాష్ట్రంలో పలు ప్రధాన రైలు మార్గాలను కూడా కలుపుకొంటూ పోతుంది. పిడుగురాళ్ల వద్ద గుంటూరు - సికింద్రాబాద్, శావల్యాపురం వద్ద గుంటూరు - గుంతకల్, రాపూరు వద్ద ఓబులవారిపల్లె - కృష్ణపట్నం, వెంకటాపురం వద్ద గూడూరు - వెంకటగిరి మార్గాలను కలుపుతుంది. తద్వారా చెన్నై - బెంగుళూరు - తిరుపతి మార్గాలకు రైలు కనెక్టివిటి పెరగడమే కాకుండా ఈ మూడు నగరాలకు నడికుడి - శ్రీ కాళహస్తి రైలుమార్గం పూర్తయితే దూరం కూడా ఎంతో తగ్గుతుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 50 శాతం వాటా త్వరగా విడుదల చేయాల్సినవసరం ఎంతైనా ఉంది. అప్పుడే కేంద్రంపై ఈ రైలుమార్గం పనులకు రానున్న 2022-23 బడ్జెట్‌లో నిధులు భారీగా కేటాయించేలా ఒత్తిడి చేసేందుకు అవకాశం ఉంటుంది. త్వరగా పనులు జరిగేందుకు వీలుంటుంది. లేదంటే ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం భారీగా పెరిగి రాష్ట్ర ఖజానాపై కూడ భారం పెరిగే ప్రమాదముంది.

# రాష్ట్ర కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు నిర్వాహణలో భాగంగా ఆదివారం విజయవాడ, సూర్యారావుపేటలోని సహకార భవన్‌లో నామినేషన్ స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించగా ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యవర్గము ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జెవి సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన టివి ఫణి పేర్రాజు, జనరల్ సెక్రటరీగా కె.బావన ఋషి, కోశాధికారిగా వైవి కోటేశ్వరరావులు మరియు ఇంకా 19 స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ క్రమంలో టివి ఫణి పేర్రాజు మాట్లాడుతు జిల్లాల విభజన తరువాత రాష్ట్ర కమిటీ బైలా నిబంధనలకు అనుగుణంగా సాంప్రదాయ పద్దతిలో ఎన్నికల నిర్వాహణ జరగిందని మా మీద నమ్మకం ఉంచి 5వ సారి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా మమ్మల్ని ఎన్నుకొన్నందుకు సంఘ ఉద్యోగ నాయకులకు, ఉద్యోగులకు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుండి పెండింగ్ ఉన్న పిఆర్సీ బకాయిలు, జిపిఎఫ్, సరెండర్ లీవులు తదితర ఆర్థిక అంశాలపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తితో ఉందని ఈ విషయమై ఏపిజెఏసి అమరావతిలో భాగస్వామి పక్షంగా ప్రభుత్వంతో పోరాడతామన్నారు. జనరల్ సెక్రటరీ కె.భావన ఋషి మాట్లాడుతూ 53 సంవత్సరాలుగా నిర్ధిష్ట నియమాలతో మా అసోసియేషన్ పనిచేస్తోందన్నారు. ఈ ఎన్నికలకు పి.శ్యామ్‌సుందర్ అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎపి లేబర్ డిపార్ ్టమెంట్ రాష్ట్ర అద్యక్షులు బి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సంఘ కార్యవర్గ సభ్యులకు భినందనలు తెలిపారు.




ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన టివి ఫణి పేర్రాజు, జనరల్ సెక్రటరీగా కె.బావన ఋషి, కోశాధికారిగా వైవి కోటేశ్వరరావులు

# నందిగామలో మధుర గాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

**నందిగామ(విజయివాడ),డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామలో మధుర గాయకుడు ఘంటశాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఆరంభమయ్యాయి.ఉదయం 8గంటలకు ఘంటశాల చిత్రపటాన్ని స్దానిక కళాకారుల సమావేశ ప్రాంగణం నుంచి గుర్రపు బండిపై ఊరేగిస్తూ స్దానిక గాంధీ సెంటరుకు మంగళవాయిద్యాలు,ఇతర మేళతాళాలుతో తీసుకుని వెళ్ళారు.అక్కడ నుంచి తిరిగి సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు.ప్రజానాట్యమండలి కళాకారులు రంగం రాజేష్ ఈ సందర్బంగా ఘంటశాల మాష్టర్ స్వయం విరచిత గేయం ఆలపించి నివాళులర్పించారు.గాయకులు షేక్ రంజాన్‌బీ,చిలువేరు శాంతయ్య, శ్రీదేవిప్రియులు స్వరాచ్చనతో ఘంటశాలను ఘనపరిచారు.ఈ ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్దాయిలో ఘంటశాల గీతాలాపన పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్దానిక శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు,శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్,ఏసీపీ నాగేశ్వరరెడ్డి. రేపాల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రేపాల మోహనరావు,కళాసేవకులు గరికపాటి భాస్కరం బళా ్ఢరి రాఘవ కళాసమితి వ్యవస్దాపకులు బిఎస్‌జికె సాయిలు సందేశాలు ఇచ్చారు.

# ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాల మేళవింపు శివానందరాజయోగం



శివానందరాజయోగం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి భగవానుల జీవితమే ఒక రాజయోగ సందేశంగా పేర్కొంటూ శ్రీగురుధామ్‌లో జరిగిన ప్రవచనాల సారంగా వెలువడిన శ్రీశివానందరాజయోగ గ్రంథాన్ని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ఆవిష్కరించారు.

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలో శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఆదివారం ఈకార్యక్రమం జరిగింది. శుక్రవారం నుండి ఆదివారం వరకు నిర్వహించిన సద్గురు జన్మతిథి, జన్మనక్షత్ర కార్యక్రమాల్లో భాగంగా తన ప్రవచనాల సారంగా గురుతత్వ విశిష్టతలను, శివానంద సద్గురువుల మహోన్నత మార్గనిర్దేశం, దేశభక్తి, దైవభక్తి మేళవిస్తూ సద్గురుమూర్తి చేసిన బోధనలు భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈసందర్భంగా వెంకటరమణ వివరించారు. ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాల మేళవిస్తూ ప్రపంచానికి వినూత్నమైన సందేశాన్ని అందించిన భగవాన్ శ్రీశివానందమూర్తి జీవితాన్ని ఒక రాజయోగ సందేశంగా విశ్లేషిస్తూ శ్రీశివానందరాజయోగం పేరుతో ఈగ్రంథాన్ని వెలువరించినట్లు వెంకటరమణ పేర్కొన్నారు.

కాగా మూడు రోజుల క్రతువుల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, పుష్పార్చనలు, శాంతిహోమం, పూర్ణాహుతి, పల్లకీసేవ, భక్తులకు ప్రసాద వినియోగ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# ఇంద్రకీలాద్రిలో 7న కలశజ్యోతి ఉత్సవము



దుర్గామల్లేశ్వరాలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 2022 భవానీ దీక్షలను పురస్కరించుకొని మార్గశిర పౌర్ణమి బుదవారము అనగా ఈ నెల 7వ తేదీన కలశజ్యోతి ఉత్సవములో శ్రీ అమ్మవారి రథము అధికారికంగా సత్యనారాయణపురంలోని శ్రీ శృంగేరి శారదా పీఠ మహా సంస్థాన పరిపాలితమైన శ్రీ శివరామకృష్ణ క్షేత్రములో పూజా కైంకర్యముల నిర్వాహణ అనంతరము సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి ఊర్వశి సెంటర్, శైలజా థియేటర్, అలంకార్ థియేటర్, ఏలూరు రోడ్డు, స్వర్ణాప్యాలెస్, మమతా హోటల్, పోలీస్ కంట్రోల్ రూమ్, ఫ్లై ఓవర్, వినాయక గుడి, రథం సెంటర్, కనకదుర్గా నగర్, శ్రీ మల్లిఖార్జున మహా మండపం ప్రక్కన గల పాత మెట్ల మార్గము మీదుగా కొండపైకి చేరును. తదుపరి భవానీభక్తులు తీసుకు వచ్చిన జ్యోతులను కనకదుర్గానగర్ నందు దేవస్థానం సిబ్బందిచే స్వీకరించబడును. కలశజ్యోతి కార్యక్రమములో భవానీ భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఆదివారంఆలయ వేదార్చకులు రాహు కాలములో రాహుకేతు పూజలు, సూర్యారాధన నిర్వహించారు.

– శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించి,

దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రజలను పీక్కుతింటున్న ప్రభుత్వం

**విజయపురిసౌత్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** నిత్యావసర సరుకుల ధరలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పీక్కుతింటుందని టీడీపీ నేతలు అన్నారు. మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో ఆదివారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దోపిడి చేస్తుందన్నారు. కరెంట్, ఆర్టీసీ, ఇంటి పన్నులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలను దోపిడి చేస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కసారి అవకాశం అని అడిగితే నమ్మి ఓట్లు వేసిన ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీనివాసరావు, బొల్లా వెంకటేశ్వర్లు, మస్తాన్‌రావు, ఆదెపు కోటయ్య, అప్పలరాజు, కలుకూరి నాగేంద్రబాబు, స్వామినాయక్ పాల్గొన్నారు.

## షారోన్ చిల్డ్రన్స్‌హోమ్‌లో సేవా కార్యక్రమం

**గుంటూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం షారోన్ చిల్డ్రన్స్ హోమ్‌లో పిల్లలకు స్టేషనరీ,భోజన వితరణ జరిగింది.ఈ సందర్భంగా సీదా పవన్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతినిత్యం జరుగుతుంటాయని తెలిపారు.మంచి చేయడానికి అవధులు పెట్టుకోకూడదన్నారు.మనకు కలిగిన దానిలో నుంచి ఎంతోకొంత మేరకు సహాయపడటం మనిషిగా ఒక ధర్మమని ఆయన అభిప్రాయపడ్డారు.సమాజ హితం కొరకు మనం మంచి చేయడానికి మన పని మనం చేస్తే,భగవంతుడు మనకు మంచి చేస్తారని ఆయన చెప్పారు.కార్యక్రమంలో సీదా పవన్,సీదా మణికంఠ,తిరుమలశెట్టి రాఘవ,జినా విశ్వనాథం, బాలినేని అరవింద్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీమ మీదుగా షోలాపూర్,తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లురైల్వే, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, షోలాపూర్-తిరుపతి-షోలాపూర్‌ల మధ్య పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 01437 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15, 16 తేదీల్లో గురువారం రాత్రి 9:40 గంటలకు షోలాపూర్ నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి 7:45 గంటలకు తిరుతపి చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో తిరుపతి నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈనెల 16, 17 తేదీల్లో శుక్రవారం రాత్రి 9:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి శనివారం రాత్రి 7:10 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు, ఖుర్దువాడి, బర్సి, ఉస్మానాబాద్, లాతూరు, లాతూరురోడ్డు, ఉద్గీర్, బీదర్, హమ్నాబాద్, గుల్బర్గా, వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుతకల్లు, గుత్తా, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల ఆఖరు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జాల్నా నుంచి తిరుపతికు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్07414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 11, 18, 25, జనవరి 01 తేది వరకు పొడిగించారు. అలాగే తిరుపతి నుంచి జాల్నాకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07314 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 06, 13, 20, 27 వరకు పొడిగించారు. అలాగే జాల్నా నుంచి చాప్రాకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07, 14, 21, 28 తేదీల్లోను, తిరుగుప్రయాణంలో ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 త్రేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 09, 16, 23, 30 తేదీల వరకు పొడిగించారు.

# మళ్లీ రానుంది వైఎస్సార్సీ ప్రభుత్వమే

## - డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జయహో బిసి' మహాసభ ఏర్పాట్లను పరిశీలించి మంత్రులతో చర్చిస్తున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే ఏర్పడబోతోందని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలరావు జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈనెల 7న వైకాపా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జయహో బిసి వెనుకబడిన కులాలే వెన్నెముక మహా సభ ఏర్పాట్లను ఆదివారం డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, తన సహచర మంత్రులతోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశం కోసం రాష్ట్రంలోని బిసిలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. జయహో బిసి సభకు సంబంధించి 26 జిల్లాల్లోని ప్రతి బిసి సోదరుడికి ఆహ్వానం పంపినట్టు తెలిపారు. బిసిల సంక్షేమంపై ప్రతిపక్షనేతగా ఉన్నపుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో డిక్లరేషన్ ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సింహభాగం బిసిలకే దక్కుతోందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బిసిలకు రాజకీయంగా ఇలాంటి స్థానాన్ని కల్పించలేదన్నారు. రాష్ట్రంలో బిసిలకు సిఎం జగన్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. కాగా జయహో బిసి సభలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

# నేడు కర్నూలులో 'సీమ గర్జన'

≫ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి జన సమీకరణ చేసి సభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ సభ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రతిపక్షాల నుంచి సరైన సమాధానం నిర్ణయాలురాకుంటే, మరో ఏర్పాటు వాదానికి మూలకారకులవుతారు అంటూ మేధావులు రైతు ప్రజా సంఘాలు హెచ్చరించాయి. కేవలం న్యాయ రాజధానిని రాయలసీమకు ఇవ్వడానికి కూడా మనసొప్పని వారు, రేపు గొంతు తడుపుకోవడానికి కాసిన్ని నీళ్లు పోస్తారా.. ? అనే ఆందోళనలో సీమ వాసులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకోవడంతోపాటు సీమవాసుల్లో అభివృద్ధిపై ఆశలు చిగురింప చేసిందని చెప్పాలి. అత్యున్నత న్యాస్థానం కూడా శ్రీభాగ్, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీల స్ఫూర్తినే చెప్పిన తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను, సుప్రీం కోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని సాధ్యమైనంత తొందరగా సాంకేతిక, న్యాయ సంబంధ సమస్యలు రాకుండా మరింత సమగ్రంగా అన్ని ప్రాంతాల ప్రయోజనాలు నెరవేరే విధంగా కొత్తగా అభివృద్ధి వికేంద్రీకరణ బిల్లును అసెంబ్లీలో వెంటనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా బిల్లులో న్యాయ రాజధానిని కర్నూలులో ఏర్పాటు చేసి, హైకోర్టును భవిష్యత్తులో బెంచులుగా విభజించాలని భావిస్తున్నట్లే, రాయలసీమలోనూ మినీ సెక్రెటేరియట్, ఒక సెషన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిచాలని డిమాండ్ చేస్తున్నారు.

.ఇవి మరికొన్ని డిమాండ్లు.. :

పరిపాలన రాజధానిగా విశాఖపట్నం ఏర్పాటు చేయాలి, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు బందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి, విభజన చట్టంలో పేర్కొన్న హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, వెలుగొండ తదితర కరువు పీడిత ప్రాజెక్టులు పూర్తి చేసి నికర జలాలు కేటాయించాలి, తుంగభద్ర సమాంతర కాలువ, గుండ్రేవుల, వేదవతి, సిద్దేశ్వరం-ఆలుగు, సాంప్రదాయ నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి, కృష్ణా యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి, గుంతకల్లులో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి, ఎయిమ్స్, అగ్రికల్చర్ యూనివర్సిటీలను రాయలసీమలో నెలకొల్పాలి, రాయలసీమ ప్రాంత సమస్యలు, సాంస్కృతిక అధ్యయనానికి ప్రత్యేక సంస్థలను నెలకొల్పాలి, కడప ఉక్కుకర్మాగారం నిర్మాణం పూర్తి చేయాలి, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసే చర్యలను ఉపయోగించుకోవాలి, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ సంవృద్ధిగా నిధులు కేటాయించి, వెంటనే అభివృద్ధి చర్యలు తీసుకోవాలి, నిధులు,నియామకాలు మూడు ప్రాంతాలకు ఏక కాలంలో సమానంగా పంచాలి, ఉత్తరాంధ్ర, ప్రకారం , నెల్లూరు,పల్నాడు తదతర వెనుకబడిన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, ఈ డిమాండ్లతో నేడు జరుగుతున్న సీమ గర్జన భారీ బహిరంగ సభకు లక్షలాది మంది తరలిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వ్యవసాయరంగంలో పలు సంస్కరణలు

## ఉచిత విద్యుత్తు విధానం నిరాటంకంగా అమలు: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శకి ్తవంతం కావాలన్నారు.రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్ి ్టన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ ౦ైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా .10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడ దన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు.రైతు అవసరాలకు ఏనాడు స క్రమంగా విదు ్యత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో ్ల విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్ళి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.ఈ పరిస్ధితులను పాదయాత్ర సమయంలో తాను స ్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత ్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంత రాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్ల ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు ఉచిత సరఫరా,మీటర్ల అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మెగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక,ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు..క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ్ల ఉచిత విద్యుత్తు.మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు.మీటర్ల ్ల ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల ్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చు నన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుం దన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ బాల స్విమ్మర్లు ఎంపిక

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ఆదివారం జరిగిన స్విమ్మి ంగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈతల పోటీల్లో ప్రతిభ ప్రదర్శించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ ్స అసోసియేషన్ బాల స్విమ్మర్లు తనుష్క, చరణ్‌తేజ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు అసోసియేషన్ మేనేజర్ అన్నంనేని కళ్యాణ్, కోచ్ పొట్టాబత్తిన సందీప్ తెలిపారు. విజయవాడలోని సర్ విజ్జ స్విమ్మింగ్‌పూల్‌లో 1, 2, 3 గ్రూపుల్లో 10 నుండి 17 సంవత్సరాల వయసుగల బాల, బాలికలకు నిర్వహించిన ఈ ఈతల పోటీల్లో టిఎం చరణ్‌తేజ, డి రమోమన సఫీరా, ఏ తనిష్క, బి భవ్య సాయిశ్రీ పాల్గొన్నారు. వీరిలో చరణ్‌తేజ, తనుష్క ఈనెల 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే 7వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రతినిధులు వివరించారు. ఈపోటీల్లో విజయం సాధించిన వారు త్రివేంద్రంలో జరిగే ఆల్ ఇండియా పోటీలకు అర్హత పొందు తారని పేర్కొన్నారు. ప్రతిభ ప్రదర్శించి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన బాలలను డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురం గారావు-లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, పలువురు సీనియర్ స్విమ్మర్లు అభినందనలు తెలిపారు.



పోటీల్లో ప్రతిభ ప్రదర్శించి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు తనుష్క, చరణ్‌తేజ.

## సాగరమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**విజయపురిసౌత్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** స్థానిక సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవ రూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి, విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఆలయంలో దివ్య బలిపూజ జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తేరు ప్రదిక్షణ గావించారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం

## టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

**కారంపూడి, డిసెంబరు 4:** రాష్ట్రాన్ని అభివృద్ధిలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం కారంపూడిలో టీడీపీ ఆధ్వర్యాన ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ పార్టీ కార్యకర్తలు జెండా చెట్టు బజార్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికారం చేపట్టి నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. అవినీతి, అక్రమాలు వైసీపీ పాలనలో ఎక్కువయ్యాయన్నారు. ప్రభుత్వ పనితీరు ఎండగట్టేందుకు ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, షేక్ నన్నేసా, బొల్నేడి హరికృష్ణ, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల కార్డుల్లో భారీ అవినీతి

## లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

**కారంపూడి, డిసెంబరు 4:** అధికారుల అండదండలు, ప్రజాప్రతినిధులు ఆశీస్సులతో ప్రభుత్వానికి, ప్రజలకు సంధానకర్తలుగా ఉన్న వాలంటీర్లు కౌలు రైతుల కార్డుల విషయంలో అవినీతికి పాల్పడినట్లు ఆదివారం వెలుగుచూసింది. మండలంలోని ఒప్పిచర్లలో పొలాలు లేక, పొలం పని చేయని వ్యక్తులకు కౌలు రైతు కార్డులు విచ్చలవిడిగా జారీ చేశారు. కార్డులు పొందిన ప్రతి ఒక్కరూ లక్షల్లో లబ్ధిపొందారని సమాచారం. గ్రామం మొత్తం కూడా 150 మంది లబ్ధిదారులు గ్రామంలో కౌలు రైతు కార్డులు పొంది రూ. 40 లక్షల ప్రజాదనం దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ నాయకుడు గ్రామ వాలంటీర్లను అడ్డుపెట్టుకొని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కుమ్మక్కై ప్రజాధనం దుర్వినియోగంకు పాల్పడినట్లు తెలుస్తోంది. సామాన్య ప్రజలకు న్యాయం చేయలేని అధికారులు అక్రమార్కులకు అవకాశాలిస్తూ చేదోడు, వాదోడుగా ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈబీసీ నేస్తం పథకంలో ఒక్కో లబ్ధిదారుడు వద్ద నుంచి రూ 3 వేల నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేశారని స్పందించిన ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి గ్రామంలో దండోరా వేయించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పిన కొద్ది రోజులకే బినామీ కౌలు రైతుల కార్డుల విషయంలో ప్రజాధనం దుర్వినియోగంపై అధికారులు, ప్రజాప్రతినిధుల్లో అలజడి నెలకొంది.

**తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్**

బినామీ కౌలు రైతుల కార్డుల విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వ్యవసాయశాఖ, వీఆర్వోలతో సమీక్ష నిర్వహించి కౌలు రైతుల కార్డులు గ్రామంలో ఎంతమందికి మంజూరు చేశార అనే దానిపై పూర్తి విచారణ చేస్తామన్నారు. కార్డులు పొందిన వారు ఎంత తీసుకున్నారు అనే దానిపై విచారణ జరిపి అనర్హులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.

# పాలమూరు జిల్లాలో పచ్చి అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** వాల్మీకి బోయాలకు ఎస్టీలో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన అని చెప్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్రానికి పంపిన తీర్మానం పత్రాన్ని విడుదల చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం పాలమూరు జిల్లాకు వచ్చిన ప్రసంగించిన ముఖ్యమంత్రి అన్ని పచ్చి అబద్దాలు మాట్లాడారని డికె అరుణ ద్వజమెత్తారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటనపై ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎనిమిదిన్నర ఏళ్లు గడుస్తున్నా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న విషయం మరిచిన కెసిఆర్, ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కమీషన్లకు అలావాటు పడి లక్షల కోట్లు పందికొక్కులా మెక్కారన్నారు. కృష్ణా జలాల విషయంలో ఏపి ముఖ్యమంత్రితో లాలూచి పడి తెలంగాణ వాటాను అమ్ముకున్నారని డికె అరుణ ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేని కెసిఆర్, కేంద్రం అడ్డంకులు పెడుతుందని చెప్పి, బిజెపి జాతీయ నాయకత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రికి కేవలం తన కుటుంబ సభ్యులను అవినీతి కేసుల నుంచి ఎలా తప్పించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదని, అవినీతికి ప్పాలడితే సొంత బిడ్డను కూడా విడిచి పెట్టానని స్వయంగా అసెంబ్లీ సాక్షుగా చెప్పిన కెసిఆర్ తన కూతురి విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు.

పాలమూరు జిల్లాలో వలసలు లేవని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మంత్రి మల్లారెడ్డి గురించి కెసిఆర్ ఎంతో గర్వంగా పాలమూరు సభలో మాట్లాడటం పట్టి చూస్తే, ముఖ్యమంత్రి టిఆర్ఎస్ నాయకులను అవినీతికి ప్రోత్సాహిస్తున్నారని స్పష్టంగా అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గెలిచేమ్యాచ్‌లో రాహుల్ క్యాచ్‌మిస్!

## వికెట్ తేడాతో భారత్‌పై బంగ్లాదేశ్ గెలుపు



**ఢాకా:** భారత్ బంగ్లాదేశ్ జట్లమధ్య జరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. నాలుగు ఓవర్లు ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఆల్‌రౌండర్ మెహిదీ భారీ షాట్లతో బంగ్లాకు విజయం తెచ్చాడు. వాస్తవానికి భారత్ గెలిచే మ్యాచ్ అయినా కేవలం ఒకే ఒక్క క్యాచ్‌మిస్ మొత్తం మ్యాచ్‌నే మార్చేసింది. దీనితో బంగ్లాదేశ్ గెలుపు సులువయింది. 42.3 ఓవర్లలో కెఎల్‌రాహుల్ అద్భుతమైన క్యాచ్‌మిస్‌చేసాడు. అదే బంగ్లాదేశ్‌కు వరంగా మారింది. ఆచితూచి ఆడిన మెహిదీ విజయంచేజిక్కించుకున్నాడు. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. దీపక్‌చాహర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మొదటి బంతికే నజ్ముల్ హుస్సేన్ డకౌట్ అయ్యాడు. రోహిత్ చేతికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు. దీనితో బ్యాటింగ్‌లో రాణించకపోయినా టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసారు. క్రమంగా జోరుపెంచిన బంగ్లా బ్యాటర్లు దూకుడు చూపించారు. లిటన్‌దాస్ 41.పరుగులు 63 బంతుల్లో మూడుఫోర్లు ఒకసిక్స్‌సాధించి చెలరేగాడు. కానీ వాషింగ్టన్‌సుందర్ ఆతడిని లాక్‌చేసి పెవిలియన్‌కి పంపించాడు. తర్వాతనుంచి బంగ్లాదేశ్‌కు భారీ షాక్‌లు తగిలాయి. వరుసగా వికెట్లు కుప్పకూలాయి. షాబాజ్ అహ్మద్‌వేసిన 23వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదిన షకీబ్ అల్‌హసన్29 ఔట్ అయ్యాడు. 95 పరుగులవద్ద బంగ్లాదేశ్ నాలుగో వికెట్ కోల్పోయింది. తర్వాత స్వల్ప వ్యవధిలోనే బంగ్లాదేశ్ మరో రెండు వికెట్లు కోల్పోయింది. శార్దూల్‌ఠాకూర్‌వేసిన 34.5 ఓవర్‌కు వమ్ముదుల్లా 14 వికెట్లముందు దొరికిపోగా సిరాజ్‌వేసిన 35.1 ఓవర్‌కు ముష్ఫికర్ రహీమ్ 18పరుగులవద్ద క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సిరాజ్‌వేసిన 39.3 బంతికి హసన్‌మహ్మద్ ఎల్బీగా వెనుదిరిగాడు. బంగ్లాదేశ్ తొమ్మిదో వికెట్ పడిపోయింది. 42.3 ఓవర్‌లో కెఎల్‌రాహుల్ అద్భుత క్యాచ్‌ను మిస్‌చేసాడు. మెహదీ భారీ షాట్‌కడితే అది చాలా హైట్‌కువెళ్లింది. ఆ బాల్‌ను రాహుల్‌మిస్‌చేసాడు. లేకపోతే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించేది. ఇక నోబాల్స్‌కూడా బంగ్లా బ్యాటర్లకు వరంగా మారాయి. దీనితో తొలి వన్డేలో బంగ్లాదేశ్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. భారత్‌నిర్దేశించిన 187 పరుగుల లక్ష్యాన్న బంగ్లాదేశ్ 46 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టపోయి ఛేదించింది. భారత బౌలర్లలో మహ్మద్‌సిరాజ్ మూడు, కుల్‌దీప్‌సేన్‌రెండు వాషింగ్టన్‌సుందర్‌రెండు, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్ తలోవికెట్‌తీసారు. మూడు వన్డేలసిరీస్‌లో ఇపుడు బంగ్లా 1:0 తేడాతో ఆధిక్యంలోకి వెళ్లింది. బుధవారం రెండో వన్డేజరుగుతుంది. గెలిచేమ్యాచ్ ఓటమి పాలడవంతో అభిమానులు రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



# అద్భుతక్యాచ్‌తో అదరగొట్టిన కోహ్లీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన తొలి వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అద్భుతకాచ్‌పట్టాడు. 24వోవర్‌లో గాల్లోకి జంప్‌చేసి కళ్లుచెదిరే క్యాచ్ అందుకున్నాడు మన కోహ్లీ. ఆక్యాచ్‌కు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కోహ్లీపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. వాట్‌ఎ క్యాచ్‌కోహ్లీ అంటూ ప్రశంసిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా పోరాటం చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 41.2 ఓవర్లలో 186 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ తరఫున కెఎల్‌రాహుల్ 70 బంతుల్లో 73 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27 పరుగులు కోహ్లీ 9 పరుగులతో నిరాశపరిచారు. శిఖర్‌ధావన్ ఏడుపరుగులేచేసాడు. బంగ్లాదేశ్ బౌలర్ షకీబుల్ ఎహసన్ ఐదు వికెట్లతో ఔరా అనిపించాడు. ఎబాదత్ నాలుగు వికెట్లు తీసి చెలరేగిపోయాడు. బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా తొలి బంతికే షాంటో వికెట్‌ను కోల్పోయింది. తర్వాత అన్మమహల్‌హక్‌ను 14వద్ద సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. లిట్టన్‌దాస్ 41పరుగులతోకాస్త ఊపుతెచ్చాడు. ఈటైమ్‌లోనే షకీబుల్ హసన్‌ను తన సూపర్‌క్యాచ్‌తో కోహ్లీ పెవిలియన్‌కు పంపించాడు. 24వ ఓవర్ వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌కువచ్చాడు. మూడోబంతిని షకీబుల్‌హసన్ ఎక్స్‌ట్రాకవర్‌సలోకి షాట్ ఆడాడు. గాల్లోకి లేచినబంతి కోహ్లీకి కొంచెం దూరంలోనే వెళ్లింది. ఆ బంతిని గాల్లోకి జంప్‌చేస్తూ కళ్లుచెదిరేక్యాచ్ అందుకున్నాడు. ఫలితంగా 29 పరుగులతో నిలకడగా ఆడుతున్న షకీబుల్ హసన్ పెవిలియన్‌బాటపట్టాడు. కోహ్లీక్యాచ్‌సోషల్‌మీడియా మొత్తం వైరల్ అయింది.



# బ్రెజిల్‌కు ఝులక్ ఇచ్చిన కామెరూన్

**లూసైల్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్‌దశలోమరో సంచలనం ముగిసింది. ఐదుసార్లు ఛాంపియన్ బలమైన బ్రెజిల్‌కు కామెరూన్ షాకిచ్చింది. విన్సెంట్ అబూబార్ లేటు గోల్‌తో గ్రూప్‌జిలో జరిగిన మ్యాచ్‌లో కామెరూన్ 1:0తో బ్రెజిల్‌కు ఝులక్ ఇచ్చింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన బ్రెజిల్ ఈపాటికే నాకౌట్‌చేరింది. రిజర్వుబెంచ్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన బ్రెజిల్ టీమ్ ఫస్టాఫ్‌లో పదేపదే దాడులుచేస్తూ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. సెకండాఫ్‌లోనూ అదే తీరు. దీంతో మ్యాచ్‌పేలవమైన గోల్‌లెస్‌డ్రాకు దారితీస్తుండగా స్టాపేజ్‌టీమ్‌లో సబ్‌స్టిట్యూట్ ఆటగాడు జిరోమ్ ఎన్‌గామ్ కొట్టిన క్రాస్‌ను అబూబాకర్ హెడర్‌తో గోల్‌లోకి పంపి కామెరూన్‌ను 1:0తో గెలిపించాడు. అయితే గోల్‌కొట్టినతర్వాత నిబంధనలకు విరుద్ధంగా అబూబాకర్ జెర్సీని తీసేసి సంబరాలుచేసుకోవడంతో రెఫరీ ఎల్లోకార్డుచూపించాడు. అంతకుముందే ఎల్లోకార్డుపొందడంతో ఆతడు రెడ్‌కార్డుగామైదానం వీడాడు. 2002 తర్వాత కామెరూన్‌కు ఇదే తొలివిజయం. బ్రెజిల్‌ను ఓడించిన తొలి ఆఫ్రికా జట్టుగా కామెరూన్ రికార్డుసాధించింది. మ్యాచ్‌లో ఓడినా మొత్తం ఆరుపాయింట్లతోగ్రూప్ విన్నర్‌గా నిలిచిన బ్రెజిల్ ప్రీక్వార్టర్స్‌లో దక్షిణకొరియాతో తలపడుతుంది. నాలుగపాయింట్లతోమూడోస్థానంలో నిలిచిన కామెరూన్ టోర్నమెంట్‌నుంచి వెనుదిరిగింది. స్విట్జర్లాండ్ మ్యాచ్‌లో కుడిచీలమండ గాయంతో జట్టుకు దూరం అయిన నెయ్‌మార్ కామెరూన్‌తోపోరుకుమైదానంలోకి వచ్చాడు. ఆమ్యాచ్‌కుముందు సహచరులు సాధనచేస్తుంటే బంతితో తానుకూడా ఆడాడు. జట్టు డగౌట్ వెనకాల స్టాండ్‌స్లోఒ కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరిన దిగ్గజం పీలేకు మద్దతుగా బ్రెజిల్ అభిమానులు బ్యానర్లుప్రదర్శించారు.

# పీలే ఆరోగ్యంపై పుకార్లు ఉధృతం

## నేను బాగానే ఉన్నానన్న పీలే



**సావోపాలో:** బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం పీలే తన ఆరోగ్యంపై వస్తున్న వార్తలపై స్పష్టతనిచ్చాడు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని, పూర్తిస్థాయిలో కోలుకుంటున్నట్లు వెల్లడించాడు. 82 ఏళ్లపీలేకు గత ఏడాది క్యాన్సర్‌కారణంగాపెద్దపేగులో కణితిని తొలగించారు. అప్పటినుంచి చికిత్సకోసం తరచూ ఆసుపత్రికి వస్తున్నాడు. తాజాగా ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు సావోపాలో పట్టణంలోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చేర్చారు. పీలే పరిస్థితి విషమించిందని, కీమో థెరపీకి కూడా స్పందించడంలేదని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఫాన్స్‌లో ఆందోలన పెరిగింది. తన ఆరోగ్యంపై వచ్చిన సమాచారం తప్పు లని ఇన్‌స్టా వేదికగా పీలే స్పందించాడు. తాను బాగానే ఉన్నట్లు వెల్లడించాడు. చికిత్స కొనసాగుతోందని, దేవుడిపై తనకు విశ్వాసంఉందని అభిమానుల ప్రేమ తనకు మరింతశక్తినిస్తోందని చెప్పాడు. పీలేకు గత ఏడాదే కేన్సర్ సంబంధిత శస్త్ర చికిత్సజరిగింది. తర్వాత ఆయన కోలుకున్నారు. ఇటీవల కేన్సర్ సంబంధిత సమస్యతోనే ఆసుపత్రిలోచేరారు. అప్పటినుంచి ఆసుపత్రిలో ఉన్న ఆయన ఆరోగ్యంపై రోజుకోరకంగా వార్తలువస్తున్నాయి.

# రొనాల్డో రికార్డు దాటేసిన లియోనల్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోనే సౌదీ చేతిలో పరాజయం పొందిన అర్జంటీనా తర్వాత వేగం పుంజుకుంది. రౌండ్‌నంబర్ 16లో ఆస్ట్రేలియాతో పోరులో 2:1 తేడాతో సంచలన విజయం నమోదుచేసింది. తన వెయ్యో మ్యాచ్‌లో కళ్లుచెదిరే గోల్‌తో ఆకట్టుకున్న కెప్టెన్ లియోనల్ మెస్సీ ఫుట్‌బాల్ దిగ్గజం డిగోమారడోనా రికార్డు బద్దలుకొట్టాడు. ఈ ప్రపంచకప్ రౌండ్16 నాకౌట్‌దశలో చేసిన తొలిగోల్‌గా రికార్డుసృష్టించారు. ఈటోర్నీలో మెస్సీ ఇప్పటివరకూ మూడు గోల్స్ సాధించాడు. ఆతడి కెరీర్‌లో ఫిఫా ప్రపంచకప్‌లలో కొట్టిన మొత్తం గోల్స్ తొమ్మిదికి చేరింది. అర్జంటీనా తరపున అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాల్లలో రెండోస్థానంలోకివెళ్లాడు. గతంలో డిగో మరడోనా ఈ స్థానంలో ఉండేవాడు. అర్జంటీనా తరపున ఫిఫా కప్‌లో అత్యధికగోల్స్‌చేసిన వారిలో గాబ్రియెల్ బటిసుట్టా పది గోల్స్‌తో తొలిస్థానంలో ఉన్నాడు. పోర్చుగల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో కంటే మెస్సీ మెరుగైన రికార్డుతో ఉన్నాడు. రొనాల్డో తన వెయ్యోఅంతర్జాతీయ మ్యాచ్‌ను 2020లో పూర్తిచేసాడు. ఈక్రమంలో ఆతడు 725 గోల్స్‌చేయగా మరో 216 గోల్స్‌చేసేందుకు



సహకరించాడు. ఇక మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌లో వెయ్యో మ్యాచ్‌ను తాజాగా ఆస్ట్రేలియాతో ఆడాడు. తన కెరీర్‌లో మొత్తం 789 గోల్స్‌చేయగా 348 గోల్స్‌కు సహకారం అందించాడు. రొనాల్డో ఖాతాలో 31 ట్రోఫీలు మెస్సీవద్ద 41 ఉన్నాయి. రికార్డులపరంగా మెస్సీ ఎంతో మెరుగ్గా ఉన్నట్లే లెక్క. తాజా గెలుపుతో క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్జంటీనా చేరి తన తదుపరిపోరులో నెదర్లాండ్స్‌తో ఆడుతుంది.

# చిన్న చిన్న తప్పుల వల్లే 'సిప్'లో రాబడులు వెనక్కి

**ముంబై, డిసెంబరు 4:** దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ఒక సులభమైన మార్గం. క్రమశిక్షణతో పొదుపు చేస్తే, చిన్న మొత్తాలతోనే పెద్ద మొత్తంలో డబ్బు కూడబెట్టవచ్చు. అయితే కొంత మంది సిప్ ద్వారా పొదుపు చేయడం అయితే మొదలు పెడతారు గానీ, చిన్న చిన్న పొరపాట్ల వల్ల మంచి రాబడి సాధించడంలో విఫలం అవుతుం



టారు. కాబట్టి ఎలాంటి విషయాల్లో తప్పులు చేస్తుంటారు? వాటిని ఎలా నివారించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. పెట్టుబడుల్లో లక్ష్యం చాలా ముఖ్యమైన అంశం. ఎందుకోసం పెట్టుబడులు పెడుతున్నామో అవగాహన ఉంటే, అది సాధించేందుకు సరైన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. కానీ కొంత మంది నిజానికి దగ్గరగా లేని లక్ష్యాలను ఎంచుకుంటుంటారు. ఉదాహరణకు ఇప్పుడు మీ వయసు 30యేళ్లు. 50యేళ్ల వయసులో పదవీ విరమణ చేయాలి. ఇందుకోసం రూ.5 కోట్లు సంపద మీ లక్ష్యం అనుకుందాం. ఇది వాస్తవానికి దగ్గరగా ఉందా? లేదా? అనేది తెలుసుకోవాలి. ఇందుకోసం మీ ప్రస్తుత ఆదాయం, ప్రస్తుతం ఉన్న కుటుంబ బాధ్యతలు, నెలవారీ పొదుపు చేయగల మొత్తం తదితర అంశ్రాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ మీరు నెలవారీగా రూ.50వేల వరకు సిప్ కోసం కేటాయించగలిగితే, ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఒకవేళ మీ ఆదాయం తక్కువగా ఉంటే మీరు నెలవారీ ఇంత మొత్తం పొదుపు కోసం కేటాయించలేకపోవచ్చు. భవిష్యత్తులో నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాన్ని సాధించేందుకు సిప్ చేస్తాం. లక్ష్యాలన్నింటికీ ఒకే సమయం ఉండదు. విహారయాత్రలను తీసుకుంటే యేడాది లేదా రెండేళ్ల సమయం ఉండొచ్చు. ఐదేళ్ల తర్వాత ఇల్లు కొనాలనుకుంటే డౌన్‌పేమెంట్ కోసం పొదుపు చేస్తుండవచ్చు. లేదా పది నుంచి పదిహేనేళ్ల తర్వాత పిల్లల చదువు, వివాహం కోసం 30 యేళ్ల తర్వాత రిటైర్‌మెంట్ జీవితం కోసం ఇలా రకరాల లక్ష్యాల కోసం పొదుపు చేస్తుండవచ్చు. అన్నింటికీ ఒకటే పథకాన్ని ఎంచుకోవడంలో అర్థం లేదు. యేడాది సమయం ఉన్న విహార యాత్రల కోసం ఈక్విటీ స్కీమ్‌లో పొదుపు చేయడం, 15యేళ్ల లక్ష్యం కోసం షార్ట్ టర్మ్ ఫండ్లు ఎంచుకోవడం సరికాదు. మీ లక్ష్యానికి ఉన్న సమయాన్ని బట్టి నష్టభయాన్ని తగ్గించుకుని అధిక రాబడి పొందగలిగేలా సరైన పథకాలను ఎంచుకోవడం ముఖ్యం. సిప్ ప్రారంభిం లేదు. మీకు వీలైనంత పెట్టుబడి పెట్టొచ్చు. అయితే మీరు ఎంచుకున్న సిప్ మొత్తానికి కట్టుబడి ఉండడం ముఖ్యం. ఇంటి ఖర్చులు, బీమా, రుణాలు ఇలా అనేక ఖర్చులు ఉంటాయి. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ వేసుకోవాలి. అప్పుడు మీరు ఎంత మొత్తం కేటాయించగలరో తెలుస్తుంది. దాని ప్రకారం ప్లాన్ చేసుకోవాలి. ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తాయి. స్వల్ప కాలంలో అధిక ఒత్తిడికి గురవుతుంటాయి. మార్కెట్ల దిద్దుబాటు సమయంలో సిప్‌ను రద్దు చేయడం వల్ల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి మార్కెట్లు హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఓపిగ్గా ఉండాలే తప్ప సిప్‌ను రద్దు చేయడం సరికాదు. మార్కెట్‌దిగువలో ఉన్నప్పుడు పొదుపు చేస్తే అధిక యూనిట్స్ సమకూర్చుకోవచ్చు.

# ఉద్యోగుల నియామకానికి అమెజాన్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ప్రపంచంలోనే అతి పెద్ద ఇ-కామర్స్ కంపెనీ అయిన అమెజాన్ దాదాపు 10వేల మందిని తొలగించనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. తాజాగా ఇప్పుడు కొత్తగా ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని చూస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. అమెజాన్ తన క్లౌడ్ యూనిట్‌కోసం కొత్త ఉద్యోగులను నియమించుకోవాలని భావిస్తోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ విభాగంలో మరింత మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మాట్ కార్మాన్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో రిక్రూట్‌మెంట్ జరిగినప్పటికీ, వచ్చే యేడాది మరిన్ని రిక్రూట్‌మెంట్లు జరుగుతాయని కూడా తెలిపింది. ఖర్చులను తగ్గించుకునేందుకు అమెజాన్ ఉద్యోగుల తొలగింపులను చేపట్టింది. అయితే దాని కోసం రిక్రూట్‌మెంట్‌ను పూర్తిగా ఆపేది లేదని తెలిపింది. కంపెనీ క్లౌడ్ యూనిట్ అత్యంత లాభదాయకంగా ఉంటుందని చెబుతున్నారు. గార్మాన్ కూడా వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. కాబట్టి ఈ విభాగంలో పెట్టుబడులను పెంచుతూనే ఉంటామని అమెజాన్ తెలిపింది. కాబట్టి ఇతర రంగాల్లో తొలగింపులు జరుగుతున్నపటికీ, వెబ్ సేవల్లో నియామకాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. అమెజాన్ క్లౌడ్ యూనిట్ మూడోత్రైమాసికంలో మొత్తం 20.5 బిలియన్ డాలర్ల విక్రయాలను నమోదు చేసింది. అయితే ఈ రంగంలో వృద్ధి మందగించిందని కంపెనీ పేర్కొంది. వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఒక సంస్థ ఇప్పుడు నియామకం చేస్తున్నట్లు చెప్పినప్పుడు కొంత సౌకర్యాన్ని అందించవచ్చు.





# వాణిజ్యం

# కెరీర్ బ్రేక్ ఉన్నవారికి మ్యారికో రెండో ఛాన్స్..

**ముంబై, డిసెంబర్ 4:** దేశంలోని ప్రఖ్యాత ఎఫ్‌ఎంసిజి కంపెనీ మ్యారికో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. ఉద్యోగాలను పోగొట్టుకున్న, వృత్తి పరమైన విరామం తీసుకున్న నిపుణులకు రెండవ అవకాశం ఇస్తూ తమ సంస్థలోకి స్వాగతం పలుకుతోంది మ్యారికో లిమిటెడ్ సంస్థ. ఇందు కోసం రెండవ కెరీర్ ప్రోగ్రామ్ ఫీనిక్స్‌ను ప్రారంభించింది. ఫీనిక్స్ అనేది కెరీర్ ట్రాన్స్‌షర్ ప్రోగ్రామ్. ఇది కనీసం యేడాది కెరీర్ విరామం తీసుకుని కార్పొరేట్ ప్రపంచానికి తిరిగి రావడా నికి ఆసక్తి చూపుతున్న నిపుణులకు అవకాశా లను అందిస్తున్నట్లు మ్యారికో వెల్లడించింది. సదరు నిపుణులు ఆరోగ్య కారణాలు, ఆకాం క్షలు లేదా వ్యక్తిత్వ ప్రాధాన్యతలను నెరవేర్చుకునేందుకు విరామం తీసుకున్న నిపుణులకు కంపెనీ ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. మ్యారికో ప్రవేశ పెట్టిన ఈ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించేందుకు సదరు అభ్యర్థులు గతంలో కనీసం రెండేళ్ల పాటు ఉద్యోగం చేసిన అనుభ వం కలిగి ఉండాలని వెల్లడించింది. ఈ కార్యక్రమం కింద కంపెనీ తన ప్రాజెక్టుల్లోని అవసరాలకు అనుగుణం గా నియామకాలు జరుగుతాయని కంపెనీ వెల్లడించింది. ఎంపిక చేయబడే అభ్యర్థులు కంపెనీకి 6,9 లేదా 12 నెలల పాటు కన్సల్టెంట్‌లుగా పనిచేయాల్సి ఉంటుంది. అయితే వారిని పర్మనెంట్ ఉద్యోగిగా కంపెనీలో తీసుకోవడానికి అప్పటి వరకు వారి పనితీరు, కంపెనీ లో ఉద్యోగాల లభ్యతపై ఆధారపడి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. మారుతున్న ఆధునిక యుగం లో ఉద్యో గులు తమ కెరీర్‌ను చాలా భిన్నంగా ఉండాల ని కోరుకోవడాన్ని కంపెనీ గుర్తించిందని మారికో లిమిటెడ్ సిహెచ్‌ఆర్ఒ అమిత్ ప్రకాష్ తెలిపారు. కొంత మందికి తమ జీవితంలోని వివిధ దశల్లో అవసరాల కారణంగా కెరీర్ విరామాలు తలెత్తవచ్చని ఆయన అన్నారు.





# సీనియర్ సిటిజన్స్ కోసం 'కెనరా జీవంధర్'!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఖాతాదారులను ఆకర్షించే క్రమంలో బ్యాంకులు పలు రకల ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. అయితే కేవలం ప్రైవేటు రంగ బ్యాంకులే ఎక్కువగా ఇలాంటి ఆఫర్లు ప్రకటిస్తుంటాయని తెలిసిందే. అయితే తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా కస్టమర్లకు పలు ప్రత్యేక వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రముఖ ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తోంది. అయితే ఇది కేవలం సీనియర్ సిటిజన్స్‌కు మాత్రమే. 'జీవంధర్' పేరుతో ఈ బ్యాంకు సేవింగ్స్ ఖాతాను అందిస్తోంది. జీరో బ్యాలెన్స్‌తో ఈ ఖాతాను తెరుచుకోవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న సీనియర్ సిటిజన్లు మాత్రమే ఈ ఖాతా తెరవడానికి అర్హులు. ఖాతా తెరిచే వ్యక్తి వయసు 60లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. ఈ బ్యాంకు అకౌంట్‌లో వార్షికంగా సగటున రూ.1700 బ్యాలెన్స్‌ను మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. ఖాతాలో ఉన్న మొత్తం సొమ్ముకు ప్రతీ యేడాది 2.9 శాతం వడ్డీ లభిస్తుంది. ఖాతాదారుడికి ఉచితంగా డెబిట్ కార్డును అందిస్తారు. ఈ ఖాతా ఉన్న వారికి కెనరా పెన్షన్ ప్రోడక్ట్ కింద నెలవారీ పెన్షన్‌కు 10 రెట్లు వరకు లేదా గరిష్టంగా రూ.2 లక్షల రుణం తీసుకోవచ్చు. ఇక పెన్షన్ ఖాతా కిందికి ఉపయోగిస్తే రూ.2 లక్షల ప్రమాదబీమా లభిస్తుంది. చెక్‌బుక్‌తో పాటు, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను ఉచితంగా పొందవచ్చు. లాకర్ రెంటల్స్‌పై 25శాతం డిస్కౌంట్లను అందిస్తారు. ఈ ఖాతాను ఓపెన్ చేయడానికి పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు గుర్తింపు కోసం ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉండాలి.



# యువత వలసలు దేశానికి చేటు

## జెరోధా కో ఓనర్ నితిన్ కామత్

**ముంబై, డిసెంబరు 4:** భారతీయ యువత దేశంలో ఉండాలని జెరోధా సహ వ్యవస్థాపకుడు నితిన్ కామత్ సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల వలసలు దేశానికి పెద్ద సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రెయిన్ డ్రెయిన్ నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభావంతులైన భారతీయ యువతకు భవిష్యత్తులో అత్యుత్తమ అవకాశాలు లభించే అవకాశం ఉందని నితిన్ కామత్ తెలిపారు. 25యేళ్ల లోపు ప్రతి ఐదుగురిలో ఒకరు భారతదేశానికి చెందినవారన్నారు. భారతీయ యువతకు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని అన్నారు. మెరుగైన అవకాశాల కోసం యువత అభివృద్ధి చెందిన నగరాలకు, దేశాలకు వలస వెళ్లాలని కాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత యువతకు రానున్న కాలం స్వర్ణయుగమని, అత్యుత్తమ అవకాశాలు లభిస్తాయని ఒక ఛార్ట్‌ను పొందుపరిచారు. తనను విద్యార్థులు సలహా అడిగితే వారిని దేశంలోనే ఉండమని చెబుతానని, మేధావుల వలసను మనం నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిని దేశం పట్ల బాధ్యతగా భావించాలని కామత్ అభిప్రాయపడ్డారు. మెర్సిడెస్ బెంజ్ ప్రతినిధి భారతీయుల పొదుపు సూత్రాలపై కామెంట్ చేయటాన్ని తప్పుబట్టారు. భారతీయుల పొదుపుతత్వం ప్రతికూల పరిస్థితుల్లో దేశానికి అండగా నిలుస్తుందని కామత్ అన్నారు. సిప్ పెట్టుబడులపై లగ్జరీ కార్ల తయారీదారు చేసిన కామెంట్ల కథనానికి సంబంధించిన పోస్టర్‌పై కామత్ కామెంట్ చేశారు. భారీగా అప్పుల ఊబిలో చాలా దేశాలు కూరుకుపోతున్న తరుణంలో భారతీయుల పొదుపు తత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇది చాలా కీలకమన్నారు. నెమ్మదిగా, స్థిరంగా వృద్ధి చెందడం ఆర్థికానికి మంచిదని కామత్ అభిప్రాయపడ్డారు. విలువ క్షీణిస్తున్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు అప్పులు చేయడం, ఇలా అప్పులతో ఆర్థికాన్ని వృద్ధి చేసేందుకు ఊతంగా వినియోగించడం పెద్ద పేలుడుకు దారితీస్తుందన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14